# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -30 శనివారం 21-10-2023 పేజీలు -4. వెల రూ.2/-




## అదరగొట్టిన టైగర్ నాగేశ్వరరావు

8లో



2లో

## ఓటర్లకు గుర్తులు తెలియదంటారా

- కారును పోలిన గుర్తులపై సుప్రీం అభ్యంతరం
- ఓటర్లు రాజకీయ నిరక్షరాసులు కాదు.సుప్రీం
- బిఆర్ఎస్ పిటిషన్ తోసిపుచ్చిన ధర్మాసనం
- బిఆర్ఎస్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా,

## సరస్వతీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

- మూలానక్షత్రంతో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేసిన సిఎం జగన్
- భారీగా తరలివచ్చి దర్శనం చేసుకున్న భక్తులు

2లో





2లో

## మధ్యప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళతాం
- మరోమారు అధికారం కట్టబెట్టండి
- ఎంపి ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగలేఖ

ఎట్టికైనా, మట్టికైనా

## మనోడో కావాలి

- దొంగ రేవంత్‌రెడ్డిని నమ్మితే ఇక అంతే
- తెలంగాణ ఆకాంక్షను అణిచివేసింది కాంగ్రెస్సే
- రైతుబంధు, దళితబంధు కలలోనైనా ఊహించమా
- మంత్రి కెటిఆర్

మిగతా 2లో



హైదరాబాద్,అక్టోబర్20 **జనవాహిని**

:తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉండే ఆర్తి రాహుల్‌కో, మోదీకో ఉండదు.. ఎట్టికైనా, మట్టికైనా మనోడే కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, మామిళ్ల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచేది పైళ్ల శేఖర్ రెడ్డి అని కేటీఆర్ తెలిపారు. సొంతింటికి తిరిగి వచ్చిన జిట్టా బాలకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు. దారి తప్పిన కొడుకు ఇంటికి తిరిగొచ్చినట్టుంది.



మిగతా 2లో



## ప్రజా తెలంగాణ కోరుకుంటే

## దొరల తెలంగాణ వచ్చింది

- ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు
- ఢిల్లీలో మీకోసం పోరాడడానికి సైనికుడిగా ఉంటా
- జగిత్యాల సభలో రాహుల్ ఆవేశపూరిత ప్రసంగం

జగిత్యాల , అక్టోబర్20**జనవాహిని**

బీజేపీ, బీఆర్ఎస్‌లపై ఫైరయ్యారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ప్రజా తెలంగాణ కోరుకుంటే..దొరల తెలంగాణ వచ్చిందని విమర్శించారు. ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు.ఢిల్లీలో మీకోసం పోరాడడానికి తాను సైనికుడిగా ఉంటానని రాహుల్ గాంధీ అన్నారు. జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన లోక్ సభ సభ్యత్వం రద్దు చేశారని.. తాను ఉంటున్న ఇల్లు తీసుకున్నారని మండిపడ్డారు. మీ ఇల్లు అవసరం లేదు తీసుకోండి.. దేశమంతా తన ఇల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ని తెర్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే..బలహీనవర్గాల కులగణన



# కరెంట్ కష్టాలే ఉద్యమం రాజేశాయి




- ఆనాటి అవమానాలు, అనుభవాలే ప్రేరేపించాలి
- కరెంట్‌తో పడ్డ గోసలు అన్నీఇన్నీ కావు
- కరెంట్ కోసం ఆనాటి సిఎంలను నిలదీసా
- తెలంగాణ వచ్చాక కరెంట్ సమస్య లేకుండ ఆచేసాం
- గజ్వేల్ నియోజకవర్గ నేతలో సిఎం కెసిఆర్ ములాఖత్

హైదరాబాద్,అక్టోబర్20 **జనవాహిని**

కరెంట్ కష్టాలే తనను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించాయని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఆనాటి అనుభవాలు,అవమానాలు తెలంగాణ కోసం యుద్ధం చేసేలా చేశాయన్నారు. సమైక్య రాష్ట్రంలో పరిశ్రమలు, కరెంట్ విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల నాటి ముఖ్యమంత్రుల ను ప్రశ్నించిన విషయాన్ని సీఎం కేసీఆర్ వివరించారు. తెలంగాణకు పరిశ్రమలు రావొద్దా.. కరెంట్ కష్టాల తో రైతులు ఇబ్బందులు పడాల్నా.. అని నాటి సీఎంలను నిలదీసినట్లు సీఎం గుర్తు చేశారు. నాటి సమైక్య పాలకుల అరాచకాలను భరించలేకనే తెలంగాణ సంక్షేమం కోసం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టానని కేసీఆర్ తెలిపారు. శీమర్ పేట సమిపంలోని తూంకుంటలోని కన్వె న్షన్ హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావే శమయ్యారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఆ రోజున్న ముఖ్యమంత్రి కేబినెట్

మిగతా 2లో



## గరిష్ట స్థాయికి వడ్డీ రేట్లు

- ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారింది
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్20 **జనవాహిని**

ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకుంది. అయితే, ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కీలక కామెంట్స్ చేశారు.అయితే, ప్రస్తుత ఆర్థిక విధాన రూపకల్పన సంక్లిష్టంగా మారిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. 2023లో ఇప్పటి వరకు పాలసీ రేట్లపై ఆర్బీఐ విరామం కొనసాగించిందని అన్నారు. ప్రస్తుతం వడ్డీరేట్లు అధికంగానే ఉన్నాయని, అవి ఇంకెంత కాలం కొనసాగుతాయో చెప్పలేమని తెలిపారు. ఇవాళ జరిగిన ఓ

మిగతా 2లో

## ఎట్టికైనా, మట్టికైనా మనోడో కావాలి

(మొదటి పేజి (తరువాయి)

ఈనగాసి నక్కలపాలు చేయొద్దని కలిసి వస్తున్నారు. రూ. 50 లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. సోనియా గాంధీని బలి దేవత అన్నది రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఉద్యమంలో బిడ్డలు అమరులు కావడానికి కాంగ్రెస్ కారణం. సోనియమ్మ దయతలచి తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. టీఆర్ఎస్ లేకుంటే టీ పీసీసీ, టీ బీజేపీ ఉండేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ జాతీయ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తాము ఎవరికి ఏ టీం, బీ టీం కాదు.. తెలంగాణ ప్రజల టీం అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నది రేవంత్ రెడ్డే. రేవంత్ అవసరానికి కండువా మార్చుకుంటే తామంతా మారాలా..? తెలంగాణ ఆకాంక్షలను మొదటి నుంచి అణిచివేసింది కాంగ్రెస్సే. బీసీ జన గణన చేయాలని అడిగితే మోదీ పెడచెవిన పెట్టారు. తెలంగాణ ప్రజల్ని గుజరాతీ విముక్తి చేస్తాడని మోదీ అన్నారు. తెలంగాణలో తాము ఏం చేయలేదని ఓడిస్తారు..? సాగు, తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి ఇస్తున్నామన్నారు. అన్నిరంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. అన్ని కులవృత్తుల వారిని అభివృద్ధి చేస్తున్నాం. తెలంగాణలో ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నాం. ముదిరాజ్ బిడ్డలకు గౌరవం ఇచ్చింది సీఎం కేసీఆర్. కేసీఆర్ ఏకు మేకు అయితడని కాంగ్రెస్, బీజేపీకి భయం పట్టుకుంది. కాంగ్రెస్‌కు ఐదారుగురు ముఖ్యమంత్రులు దొరికినా, ఓటర్లు దొరకడం లేదు. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అయితడని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కరెంట్ కష్టాలే ఉద్యమం రాజేశాయి

(మొదటి పేజి (తరువాయి)

మీటింగ్‌లో ఏం మాట్లాడుతారు అంటే.. ఇక తెలంగాణకు పెట్టబడులు రావు అని అన్నడు. అట్లెట్ల సర్.. నాకర్థం కాదు అని ప్రశ్నించాను.. తల్లే దయ్యం అయినాక పిల్ల ఎట్ల బతుకుతది అని ప్రశ్నించాను. ముఖ్యమంత్రే స్వయానా తెలంగాణకు పెట్టుబడులు రావు అని చెప్పిన తర్వాత.. పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించాను. మీ ఉద్దేశం ఏంది.. రావొద్దు అనా..? బెదిరించుడా? అని అడిగాను. ఇది పొరపాటు.. ఇలా మాట్లాడొద్దని జగడం కూడా పెట్టుకున్నాను. తెలంగాణ అంటే ఒక లెక్క, లక్ష్యం, వాయిస్, నాయకుడు లేని పరిస్థితి అని కేసీఆర్ వివరించారు. నాడు ఎన్నికలు రాగానే.. రాయలసీమ, ఉత్తరాంధ్రకు టికెట్లు ముందు ఇచ్చేవారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ దగ్గర ఉంటదనే నెపంతో లాస్ట్‌కు ఇచ్చేవారు. ఓ ఎలక్షన్ల మా నాన్న చనిపోతే నేను టికెట్ కోసం పోలేదు. అప్పుడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు. మీ టికెట్ ÷నైల్ అయిందంట.. వచ్చి ఫారాలు తీసుకొని వెళ్లమని ఫోన్ కాల్ వచ్చిందని డీఎస్పీ వచ్చి నాకు చెప్పిండు. తెల్లారగానే హైదరాబాద్ వచ్చాను.. నాచారం స్టూడియోలో ఫారాలు ఇస్తున్నారంటే అక్కడికి వెళ్లాను. అక్కడ అందరు తెలంగాణ వారే ఉన్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. దేవుడి మెట్ల వద్ద బిచ్చగాళ్లు కూర్చున్నట్టు కూర్చున్నరు. చాలా బాధ కలిగింది. ఇది ఏం పద్ధతి అని.. టెంటు వేసి నాలుగు కుర్చీలు వస్తే.. సరిపోయేది కదా అని అనుకున్నాను. సేం బిచ్చగాళ్ల సీనే కనిపిందని కేసీఆర్ తెలిపారు. ఇక మా నాన్న చనిపోవడంతో నన్ను పరామర్శించేందుకు మా ఇంటికి సాయంత్రం 22 మంది ఎమ్మెల్యేలు వచ్చారని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోదామని చెప్పిన. అప్పుడు వారు ఉన్న ఉద్యోగాలు పోతాయి తప్ప తెలంగాణ రాదు అని నిరాశతో మాట్లాడారు. సిద్దిపేట ఎమ్మెల్యే అయి తిరుగుతున్నాను. ప్రతి ఊర్లో కరెంట్ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ట్రాన్స్‌ఫార్మర్ స్కీం కింద బాయికి మూడు, నాలుగు వేలు జమ చేసి లంచాలు ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురు చూసే పరిస్థితి. రైతులకు సంబంధించిన 80 లక్షలు పైరవీకారుల వద్ద ఉన్నట్లు తేలింది. దాంతో అప్పుడున్న

విద్యుత్ అధికారిని పిలిచి అడిగాను. కరెంట్ సమస్య పోవాలంటే, పాలసీ నిర్ణయం ముఖ్యమంత్రి స్థాయిలో జరగాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు పెంచాలి, తీగలు ఇవ్వాలి, కొత్త సబ్ స్టేషన్లు ఇవ్వాలి. కొంత స్లాబ్‌లు ఇస్తే.. తెలంగాణ రైతాంగం బతుకుతది అని కరెంట్ అధికారి చెప్పారు. దాంతో నేనే 27 మంది ఎమ్మెల్యేలతో సంతకాలు చేయించి, ఎన్టీ రామారావు వద్దకు పోయినా. ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడారు. స్తంభాలు పెంచుతాం, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తాం.. కానీ బిల్లులకు స్లాబ్‌లు మాత్రం ఇవ్వను అని విద్యుత్ అధికారి తాతారావు చెప్పారు. ఇక నేను మొండి పట్టు పడితే.. ఇంకో అధికారిని పిలిపించి సీఎం మాట్లాడిండు.. ఎమ్మెల్యేలు చెప్పిందే కరెక్ట్.. ఒక పరిశ్రమ అక్రమంగా తీసుకునే కరెంట్‌ను అరికట్టి స్లాబ్‌లు ఇవ్వొచ్చని సూచించారు. అలా స్లాబ్‌లు తెచ్చిందే నేనే అని కేసీఆర్ స్పష్టం చేశారు.నాడు కరెంటు బిల్లులు పెంచం అని చెప్పి చంద్రబాబు మోసం చేశారని కేసీఆర్ తెలిపారు. నేను మంత్రిగా ఉన్న టైంలో సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మాట్లాడుతూ.. విద్యుత్ స్లాబ్‌ను రూ. 85కు పెంచాలని చెప్పిండు. తెలంగాణ రైతులు బతకకుండా వెళ్లిపోవాల్నా.. దేశంలో ఉండకుండా వెళ్లిపోవాల్నా అని అడిగాం. గంటన్నర సేపు కేబినెట్ మీటింగ్‌లో చర్చ జరిగింది. ఒప్పుకోమని కొట్లాడితే.. ఆఖరికి రూ. 35కు తెచ్చిండు. మళ్లా పెంచొద్దని కండీషన్ పెట్టాను. నేను మంత్రిగా ఉన్నాను. ఇక గజ్వేల్‌లో జరిగిన మీటింగ్‌లో చంద్రబాబుతో అదే విషయాన్ని చెప్పించాను. స్లాబ్ రూ. 35 చేసినం.. ఇక పెంచమని చంద్రబాబు మాటిచ్చిండు. కానీ 1999 ఎన్నికలు కాగానే ఎవర్ని మాట్లాడినివ్వకుండా విద్యుత్ ఛార్జీలు పెంచి, ఏడాదికి 15 శాతం పెరుగుతదని చెప్పాడు. నాకు కోపం వచ్చి బహిరంగ లేఖ రాశాను. చూస్తూ చూస్తూ మా ప్రజలను చంపేస్తుంటే మౌనంగా మాట్లాడకుండా ఉండలేం. మీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని, లేకపోతే ఈ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు న్యాయం జరగదు అని నమ్మి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి పోతాను అని చెప్పాను. వెనక్కి తీసుకోలేదు.

## ప్రజా తెలంగాణ కోరుకుంటే..దొరల తెలంగాణ వచ్చింది

(మొదటి పేజి (తరువాయి)

దేశానికి ఎక్స్‌రే లాంటిదన్నారు రాహుల్ గాంధీ.తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్ గాంధీ . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విజయభేరీ బస్సు యాత్ర మూడో రోజు మరింత జోష్‌తో సాగింది. జగిత్యాలలో యాత్రలో పాల్గొన్న ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి మండిపడ్డారు. ఈసారి దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగా ణకు మధ్యే ఎన్నికలని పునరుద్ఘాటించారు. తెలంగాణకు కేసీఆర్ నియంతలా, రాజులా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. పసుపు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామన్నారు. ఈ క్రమంలోనే ప్రజలతో తమ పార్టీకి ఉన్న ప్రేమానుబంధాలు దశాబ్దాల నాటివని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌ల కాలం నుంచి ప్రజలతో తమకు మంచి అనుబంధం ఉందని రాహుల్ తెలిపారు. ఇక్కడితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాహుల్ గాంధీ విజయభేరీ బస్సు యాత్ర ముగిసింది. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ సాగింది.



నిజామాబాద్ జిల్లాలో రాహుల్ విజయభేరీ యాత్ర ప్రవేశించింది. రాహుల్ యాత్రకు ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. కాగా.. జగిత్యాల, కొండగట్టులో రాహుల్ గాంధీ బస్సు యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది.ప్రజలతో మమేకమవుతూ రాహుల్ గాంధీ కొండగట్టు పట్టణంలో రోడ్డు పక్క తోపుడు బండిపై దోశలు కాల్చారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా రాహుల్ గాంధీ వెంట ఉన్నారు. అలాగే మసాలా దోశ తింటూ అక్కడి వారితో రాహుల్ ముచ్చటించారు. రాహుల్ గాంధీ రోడ్డు పక్క తోపుడు బండిపై మసాలా దోశ కాల్చడం ఆసక్తికరంగా మారింది. దీన్ని తమ కెమరాల్లో బంధించేందుకు మీడియా ప్రతినిధులు పోటీపడ్డారు. అనంతరం జగిత్యాలలో కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కొండగట్టు పట్టణంలో మసాలా దోశ కాల్చిన రాహుల్ గాంధీ.. రామప్ప ఆలయాన్ని దర్శించుకుని తెలంగాణ పర్యటనకు రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీతో పాటు ఆయన సోదరి ప్రియాంక గాంధీ కూడా రామప్ప ఆలయాన్ని బుధవారంనాటు దర్శించుకున్నారు. అనంతరం ములుగులో జరిగిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. తెలంగాణ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్దపల్లి, కరీంనగర్‌లో నిర్వహించిన సభల్లో గురువారంనాడు పాల్గొన్నారు.

తెలంగాణకు వస్తే తనకు చాలా సంతోషంగా ఉంటుందని, ఈ ప్రాంతంతో తన అనుబంధం కుటుంబంతో ఉన్నటు వంటిదని రాహుల్ గాంధీ పెద్దపల్లి విజయభేరీ సభలో అన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని రాహుల్ గాంధీ ప్రజలకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరుగుతున్న పోరాటంగా అభివర్ణించారు.కాంగ్రెస్ సునామీలోప్ర ్యర్థులుకొట్టుకుపోతారంటున్నారు రాహుల్‌గాంధీ.

## ఓటర్లకు గుర్తులు కూడా తెలియవంటారా

న్యూఢిల్లీ,అక్టోబర్20 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కారును పోలిన గుర్తులు తప్పించాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసుకున్న పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. ఓటర్లకు అన్నీ తెలుసని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీంతో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ తగిలినట్టయ్యింది. సుప్రీం నిర్ణయంతో బీఆర్ఎస్ అధిష్టానం,

ఆ పార్టీ అభ్యర్థులు ఆలోచనలో పడినట్లు తెలిసింది. 'భారతీయ ఓటర్లు రాజకీయ నిరక్షరాసులు కాదు. ఓటర్లకు కారు, చపాతి రోలర్, రోడ్డు రోలర్ తేడా తెలియదు అనుకుంటున్నారా?.. ఎన్నికలు వాయిదా వేయాలని మీరు కోరుకుంటున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కారును పోలిన గుర్తులను తొలగించాలంటూ న్యాయస్థానంలో బీఆర్ఎస్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. చపాతీ రోలర్, రోడ్డు రోలర్, తదితర గుర్తులను ఎన్నికల్లో ఎవరికీ కేటాయించకుండా ఎన్నికల సంఘానికి ఆదేశించాలంటూ బీఆర్ఎస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన గుర్తులతో నష్టపోయామని పిటిషన్‌లో పేర్కొంది. ఈ అంశంపై గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినా సానుకూల తీర్పు రాలేదు. అయితే హైకోర్టు తీర్పు తర్వాత దాదాపు 240 రోజుల తర్వాత సుప్రీంకోర్టుకు రావడం ఏంటి?. అధికార పార్టీగా ఉన్న మీకు ఈ విషయం తెలియదా?

' అంటూ బీఆర్ఎస్ పార్టీ న్యాయవాదులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిథాల్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఎన్నికలు వస్తున్నాయంటే చాలు స్వతంత్ర అభ్యర్థులు పోటీకి ముందుకు వస్తారు. కొందరు టిక్కెట్లు ఆశించి కానీ, మరికొందరు ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇచ్చే డబ్బుల కోసం కావచ్చు నామినేషన్లు వేయడం పరిపాటిగా మారింది. ఈవీఎంలో ఎక్కువ మంది అభ్యర్థులుంటే... పేరులో ఉన్న మొదటి అక్షరం ప్రకారం వరసగా కేటాయింపులు జరుపుతారు. గుర్తులు కూడా అలాగే కేటాయిస్తారు. అదే ఇప్పుడు అధికార బీఆర్ఎస్ కు ఇబ్బందిగా మారింది.

వేల సంఖ్యలో ఓట్లు వేరే గుర్తు పడుతుండటంతో కొన్ని చోట్ల ఓటమి అంచుల వరకూ వెళ్లి ఆగిపోవాల్సి వచ్చింది. మరికొన్ని చోట్ల కారు పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కోర్టుకు వెళ్లే ముందే ఈసీని కలిసి వినతపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు.

. ఎన్నికల సన్నాహాల సమీక్షకు హైదరాబాద్‌కు వచ్చిన ఎన్నికల సంఘం బృందం దృష్టికి ఇదే విషయాన్ని తీసుకెళ్లారు. అయితే, కారు తరహా గుర్తులను వచ్చే ఎన్నికల్లో వినియోగించాలని ఈసీ నిర్ణయించడంతో న్యాయపోరాటం చేశారు. అక్కడా ఊరట లభించకపోవ డంతో ఇక బీఆర్ఎస్ పోటీ చేసే ప్రతీ చోటా.. రోడ్డు రోలర్, చపాతీ మేకర్ వంటి గుర్తులు ఉండనున్నాయి. ఇది బీఆర్ఎస్ కు ఇబ్బందికరమేనని రాజకీయవర్గాలు చెబుతున్నయి.

## సరస్వతీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

విజయవాడ,అక్టోబర్20 విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కావడంతో సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు అనుగ్రహించారు. ఈ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో దుర్గగుడి ఆలయానికి చేరుకున్న సీఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, పసుపు,కుంకుమలను సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అమ్మవారి ప్రసాదం, చిత్ర పటాన్నిసీఎం జగన్ కు అందజేశారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం నాడు దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు.అంతకుముందు సీఎం వైఎస్ జగన్ శుక్రవారం మధ్యాహ్నం విజయవాడకు చేరుకున్నారు. కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చేరుకోగానే ఆలయం అధికారులు, వైదిక కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దుర్గగుడి చిన్న రాజగోపురం వద్ద జగన్‌కు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మూలా నక్షత్రం రోజున సీఎం జగన్ అమ్మవారిని దర్శించు కున్నారు. వేద పండితులు సీఎం జగన్ ను ఆశీర్వదించి, అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. సీఎం జగన్ వస్తున్నారని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పోలీసులు సైతం భద్రతా కట్టుదిట్టం చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం శుక్రవారం కావడంతో సరస్వతీ దేవి రూపంలో దుర్గమ్మ భక్తులకు అనుగ్రహించారు. అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో నేడు భక్తులు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు విజయవాడ ఇంద్రకీలాదికి పోటెత్తారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయం అభివృద్ధిపై సీఎం జగన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. దుర్గ గుడిలో కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం విజయవాడ నుంచి తాడేపల్లి నివాసానికి సీఎం జగన్ బయలుదేరారు. ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి



ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అక్టోబర్ 15న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 24 వరకూ కొనసాగనున్నాయి. రోజుకో అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.

## మధ్యప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

భోపాల్,అక్టోబర్20మరోమారు బిజెపికి అధికారం కట్టబెట్టాలని ప్రధాని మోడీ మధ్యప్రదేశ్ ఓటర్లను కోరారు. అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లేందుకు బలం చేకూర్చాలన్నారు. ఈ మేరకు మోడీ ప్రజలకు బహిరంగ లేఖ ర ఆశారు. ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పుతోనే అస్వస్థతతో కూడిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపామని, సమర్ధవంతమైన నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందన్నారు. బీజేపీ మరోసారి పటిష్ట ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రజలు ఇదే నమ్మకాన్ని కనబరుస్తారన్న ఆశాభావాన్ని మోదీ వ్యక్తం చేశారు. సీఎం శివరాజ్ చౌహాన్ సాధించిన విజయాలను ప్రధాని ప్రశంసిస్తూనే, మోదీ పేరు చూసి ఓటువే యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఓటరు తీర్పుపై ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ పెరుగుతోంది. గెలుపు కోసం అందివచ్చిన ఏ అవకాశాన్నీ ప్రధాన పార్టీలు వదులుకోక పోవడం లేదు. మధ్యప్రదేశ్‌లో గెలుపు ద్వారా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో గట్టి పట్టు సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్ ఓటర్లకు ప్రధాని ఒక బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు ముఖ్యమ ంత్రి శివరాజ్ సింగ్‌ను ప్రశంసిస్తూనే, తన పేరు మీద ఓటు వేయాలని ఓటర్లను ఆ లేఖలో ప్రధాని కోరారు. దీంతో సీఎంను ప్రశంసించడం, పీఎంను చూసి ఓటేయమనడంలో మోదీ ఆంతర్యం ఏమై ఉండవచ్చనే విషయంపై రాజకీయ పండితులు విశ్లేషణలో పడ్డారు

మోదీ తన లేఖలో మధ్యప్రదేశ్ రాష్ట్రంపై తనకున్న అనుబంధాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. 2014, 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని మరిచిపోలేనని అన్నారు. మధ్యప్రదేశ్ రాజకీయ చరిత్రను ఒకసారి చూస్తే, గత రెండు దశాబ్దాల్లో అనేక ట్విస్టులు, మలుపులు కనిపిస్తాయి. రాష్ట్రాన్ని 15 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ నుంచి బీజేపీ అధికారం దక్కించుకోవడంతో అప్పట్లో ఉమాభారతి సీఎంగా పగ్గాలు చేపట్టారు. అయితే లీగల్ చిక్కులు ఎదురవు తుండతో ఆమె పదవి నుంచి దిగిపోయారు. ఆసక్తికరంగా 2005లో శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం అయ్యారు. ప్రజల నాడి పట్టుకోవడంలో సమర్థుడైన శివరాజ్ సింగ్ గట్టి సీఎంగా నిలదొక్కుకున్నారు. ప్రజలంతా ఆప్యాయంగా 'మామా' అనే పిలిచేంత దగ్గం య్యారు. 2008, 2013 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీజేపీ విజయాలు సాధించింది. 2018లో మెజారిటీ కంటే ఒకింత ఎక్కువ సీట్లు కాంగ్రెస్ సాధించడంతో అధికారంలోకి వచ్చింది. అయితే, రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చింది. శివరాజ్ సీఎంగా మరోసారి పగ్గాలు చేపట్టారు.

నరేంద్ర సింగ్ తోమర్, జ్యోతిం దిత్య సింధియా, నరోత్తమ్ మిశ్రా వంటి దిగ్గజ నేతలు తమ ఉనికిని బలంగా చాటుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మోదీ లేఖ మరిన్ని ఊహాగానాలకు తావిస్తోంది. శివరాజ్‌ను ప్రశంసిస్తూనే, తన పేరు చూసి ఓటేయమని మోదీ కోరడంలో ఆంతర్యం ఏమిటనేది దానిపై ప్రస్తుతం విశ్లేషణలు జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్ ఎన్నికల తర్వాత శివరాజ్ సింగ్ సిఎంగా ఉంటారా లేక తప్పిస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## గరిష్ట స్థాయికి వడ్డీ రేట్లు

(మొదటి పేజి (తరువాయి)

సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో ద్రవ్యోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీ రేట్లు పెంచేశాయి. ఈ క్రమంలో ఆర్బీఐ సైతం గతేడాది మే నెల నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును కూడా పెంచింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు అని ఆర్బీఐ తెలిపింది. అయితే, ఇప్పటికే రెపో రేటు 6.50 శాతానికి చేరింది. ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ప్రపంచ వృద్ధిలో మందగమనం, ద్రవ్యోల్బ ణం లాంటి సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉందని శక్తికాంత్ దాస్ తెలిపారు. ఆహార ద్రవ్యోల్బణంలో అనిశ్చితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.. ఆర్బీఐతో సహ సెంట్రల్ బ్యాంకులు ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడంలో బాధ్యత వహించాలని శక్తికాంత్ దాస్ సూచించారు. ప్రస్తుతం.. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం లాంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పుకొచ్చారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో ఐనా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవని చెప్పారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదు కావొచ్చని ఆయన అంచనా వేశారు. ఇంకా రూ.10వేల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు వెనక్కి రావాల్సి ఉందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు.

## సమానత్వాన్ని నిబంధనల ఉల్లంఘనగా చిత్రీకరించొద్దు

న్యూఢిల్లీ,అక్టోబర్20 ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కెనడా, ఇండియా దేశాల మధ్య దౌత్యవివాదాన్ని రాజేసింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ..ఈ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని ఆరోపించడం, సీనియర్ భారత దౌత్యవేత్తను కెనడా వదిలివెళ్లమని ఆదేశించడంతో భారత్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్ కూడా సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను దేశం వదిలి వెళ్లాలని ఆదేశించింది. దీంతో పాటు 41 మంది కెనడియన్ దౌత్యవేత్తలను అక్టోబర్ 10 లోపు ఇండియా వదిలివెళ్లాలని, లేకపోతే దౌత్యపరంగా వారికున్న రక్షణను రద్దు చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజాగా కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను భారత్ నుంచి ఉపసంహరించుకుంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలి మాట్లాడుతూ.. దౌత్యవేత్తలు వెళ్లిపోకపోతే భారత్ ఏకపక్షంగా వారి అధికారిక హోదాను రద్దు చేస్తామని బెదిరించిందని, ఈ చర్య అసమంజసమైంది, దౌత్య సంబంధాలపై వియన్నా ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించింది

# అసలైన లబ్ధిదారులెవ్వరూ.....!

- **అర్హత కలిగిన వారికి "దళిత బంధు బీసీలోన్లు**
- **ఇవ్వకుండా, అధికార పార్టీ కార్యకర్తలకు పథకాలు ఇచ్చుకున్నారు.**
- **బలమైన కేడర్ కలిగిన సిపిఐ పార్టీ కి పినపాక నియోజకవర్గ సీటు కేటాయించాలి.**
- **సీపీఐ కార్యకర్తల ఏకాభిప్రాయ డిమాండ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- అర్హత కలిగిన వారికి అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి దళిత బంధు బీసీ లోన్లు ఇవ్వకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకు, పార్టీలు ఫిరాయించి, వారి కండువా కప్పుకున్న వారికే దళిత బంధు, బీసీ లోన్లు కేటాయించారని సిపిఐ కార్య కర్తలు ఆరోపించారు.ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుండి వస్తున్నటువంటి సంక్షేమపథకాలు అనేకం వారి కార్యకర్తలకే ఇచ్చుకున్నారని, మధ్యాహ్నం ఎలక్షన్ కోడ్ అమల్లోకి వస్తుందని తెలిసి ఆర్భాటంగా అదే రోజు సుమారు 400 మందికి దళిత బంధు పేర్లు మంజూరయ్యాయని చదివారని, కానీ వారికి కూడా దళిత బంధులో అన్యాయం జరిగిందని, ఒక్క ఇంటిలో రెండు పేర్లు కూడా వచ్చిన వారు ఉన్నారన్నారు.బీసీ లోన్లు మంజూరైన పేర్లు కాకుండా వారి కార్యకర్తల పేర్లు మంజూరు చేయడం, వారికే ఇవ్వటం జరిగిందనివారు అన్నారు.మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారంముఖ్య కార్యకర్తల సమావేశం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి కార్యకర్తలు ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పినపాక నియోజకవర్గంలో ఆనాడు సమితి ప్రెసిడెంట్ గా, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) గెలిపించుకోవడం జరిగింది.బూర్గంపాడు ఎమ్మెల్యేగా ఐదుసార్లు సిపిఐ పార్టీ గెలిచిందని రెండుసార్లు భద్రాచలం ఎంపీగా సిపిఐ పార్టీ గెలిచిందని,2011-2016 లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ గా గెలిచిందని సిపిఐ పార్టీ గెలిచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దాన్ని అనేక జడ్పిటిసిలు,ఎంపీపీలో ప్రజాప్రతినిధులుగా గెలిచి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్రంలోనే బలమైనటువంటి నియోజకవర్గం పినపాక నియోజకవర్గం అని, సిపిఐ పార్టీ ఈసారి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ సిపిఐ అలయన్స్ తో పోత్తులో భాగంగా పినపాక నియోజకవర్గంలో సిపిఐకి టిక్కెట్ కేటాయించాలని గ్రామాల నుంచి వచ్చినటువంటి కార్యకర్తలు ఏకాభిప్రాయంతో మాట్లాడడం జరిగింది.119 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తున్నటువంటి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పినపాక నియోజకవర్గంలో బలమైన కేడర్ కలిగిన సిపిఐ కి ఎమ్మెల్యే సీటు కేటాయించాలని వారు ముక్తకంఠంతో కోరారు.ప్రజలకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి.బి అయోధ్య(%జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)ప్రభుత్వ పథకాలలో పేద ప్రజలకు అన్యాయం జరిగిందని దళిత బంధు, బీసీ లోన్లు లాంటి





పథకాలలో అన్యాయం జరిగిందని కేవలం వారి కార్యకర్తలకు ఇచ్చుకున్నారని కార్యకర్తల ఆవేదన చెందుతున్నారని ఇది సరైన విధానం కాదని అసలైన లబ్ధిదారులకు ఈ పథకాలు వర్తింపజేయాలని ఏకపక్షంగా చేయడం సరైన విధానం కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇలాంటి చర్యలు ఎవరు చేసినా ఊరుకునేది లేదని భవిష్యత్తులో మంచి వారిని చూసి గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు .పినపాక నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి ,మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్రావు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు సొందే కుటుంబరావు, అక్కి నరసింహారావు ఎస్ కే సర్వర్ తోట రమేష్ బి వీరస్వామి జక్కుల రాజబాబు ఎస్వీ నాయుడు చింతల దశరథ%శీ%లు పాల్గొన్నారు.

# కూనవరం గ్రామంలో ఖాళీ అయిన కారు

- **వివిధ పార్టీల నుంచి 155 కుటుంబాలు హస్తం గూటికి**
- **కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ**
- **నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు.**
- **కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డ్స్ కి ఆకర్షితులై యువత, మహిళలు,**
- **గ్రామ పెద్దలు కారు దిగి హస్తంబాట పట్టారు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిని ప్రతినిధి :- మండలంలోని కూనవరం గ్రామ పంచాయితీ కూనవరం గ్రామంలో పై గుంపులో పర్యటిస్తున్న పాయంకి గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఇదివరకు చేసింది ఏమీ లేదని.... మోసపూరిత మాటలు చెప్పి పది సంవత్సరాలుగా అది చేస్తాం ఇది చేస్తామంటూ మభ్య పెట్టారే తప్ప వారు చేసింది శూన్యం... అన్నారు.గతంలో ఏదైనా అభివృద్ధి చేశారంటే అది ఒక్క పాయంమే తప్ప ఇంకెవరు లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రేగులగండి లెఫ్ట్ కెనాల్ పాయం హయాంలోనే అభివృద్ధి జరిగింది.ఏనిక గురువయ్య కుంటలోకి నీళ్లను తీసుకొచ్చిన ఘనత పాయం ది.ఏనిక చిట్టయ్య గుంపుకి వీధి స్తంభాలు ఏర్పాటు చేయించి కరెంటు తెప్పిచ్చిన ఘనత పాయం గారేనని

కూనవరం గ్రామంలో ప్రతి వీధి ప్రతి గల్లీ సీసీ రోడ్లు వేయించిన ఘనత పాయంది. కూనవరం ప్రజల కోరిక మేరకు ఆనాడు ప్రభుత్వాన్ని ఒప్పించి కూనవరం పంచాయతీని తెప్పించిన ఘనత పాయంది.ఇలాంటి ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వారి వల్లనే మరలా కూనవరంలో ఇంకా ఏదైనా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుసుకున్న గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో 150 కుటుంబాలు చేరినారు మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ ముసలి శీను మాజీ ఎంపీటీసీ ఏనిక కామరాజు పాయం గారి సమక్షంలో తిరిగి మరల సొంతగూటికి వచ్చినారు. ఏనిక గురవయ్య మనవడు ఏనిక రామకృష్ణ ఆధ్వర్యంలో పాయ గారి సమక్షంలో 75 కుటుంబాలు చేరినారు.ఏనిక చిట్టయ్య గుంపు నుండి 80 కుటుంబాలు పాయం చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూనవరం గ్రామపంచాయతీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందాం గెలిచిన తర్వాత మీ గ్రామానికి మిగిలిపోయిన ఏ సమస్య నైనా శక్తి వంచన లేకుండా కృషిచేసి అభివృద్ధి చేస్తానని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక



నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ లు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, వీరంకి వెంకటరావు గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈసాల ఏడుకొండలు, మాజీ వార్డ్ నెంబర్ తోలేం నాగేశ్వరరావు, టీవీ సుబ్బారెడ్డి, మాదాడి రాజేష్, పాల్వంచ రాములు, కొమరం రామ్మూర్తి, కొడెం సాంబశివరావు, కారం సూరయ్య, కటుకూరి శ్రీనివాసరావు, ఏనిక బాలు, ఏనిక దినేష్, కంగాల తాతారావు, పాయం నాగరాజు, కంగాల నాగేంద్రబాబు, పాల్వంచ శీను, కారం నాగేంద్రబాబు, ఓబి కాంట్రాక్టర్స్ వర్కర్స్ యూనియన్ (%×చీఖజ%), కొల పిన్ని మానస, గద్దల ఆదిలక్ష్మి, పాల్వంచ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, నీటి ప్రాజెక్టులు బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతి

- కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు నీటి ప్రాజెక్టులు..
- బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతి..
- సంక్షేమం వైపు కాంగ్రెస్ అవినీతి వైపు బీఆర్ఎస
- సంక్షేమం గురించి ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేయండి..
- డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి

జనవాహిణి ప్రతినిధి :- కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు.. సాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ హయాంలో అంత అవినీతిమంగా మారిందని విమర్శించారు. వైఎస్ఆర్ హయాంలోనే నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. సంక్షేమం వైపు "కాంగ్రెస్" ఉందని అవినీతివైపు "బీఆర్ఎస్" ఉందని ప్రజలు సంక్షేమం కోసం ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.శుక్రవారం తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామంలో డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ తో కలిసి పర్యటించారు. ముందుగా గ్రామంలోని బొనమ్మ, హనుమాన్, పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి పలువురు వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరారు. వార్డు సభ్యులు లక్ష్మీ, మనసూరు, బాలప్ప, ఉదయ భాస్కర్ రెడ్డి, నర్సిరెడ్డి, కిషోర్ కుమార్ గౌడ్, హరినాథ్ రెడ్డి, కేశవరెడ్డి, బసప్ప, అనంతప్ప, మాల వెంకటప్ప, కిష్టప్ప, నందు, కేశవరెడ్డి, విజయ్ కుమార్, నారాయణ తదితరులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%శా% కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఉపాధి, ఇండ్లు, వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాలని గుర్తు చేశారు. వైయస్సార్ హయాంలో తాండూర్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్లు సంక్షేమ పథకాలు అందాయని ప్రస్తుతం బీఆర్ఎస్ అవినీతి కుంభకోణంలో మునిగిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ



ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజల సంక్షేమ ఫలాలు అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమం వైపు ఉంటే%శా% బీఆర్ఎస్ పార్టీ అవినీతి వైపు ఉందని ప్రజలు ఆలోచించాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పెద్ద ఎత్తున గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న వాడిగా%శా% మీ తాండూర్ బిడ్డగా.. ఒకసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మన్నెప్ప, ఉపాధ్యక్షులు వెంకటయ్య, శివప్ప, సతీష్, మల్లేశం, శివకుమార్, గౌతం, కిషోర్ గౌడ్, మహేందర్ గౌడ్, సత్యనారాయణ, వెంకటయ్య, కాంగ్రెస్ యువ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశవాద పార్టీలను ఓడించాలి....!

- మతతత్వ బిజెపికి బిఆర్ఎస్ బిటీంగా పనిచేస్తుంది..
-అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడి...
-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు కేంద్రం లో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ అవకాశవాద పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో బొల్లం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారమే పరమావధిగా పని చేస్తుందని అన్నారు అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీటింగా పనిచేస్తుందన్నారు కేంద్రంలో బిజెపికి రాష్ట్రంలో బిఆర్ఎస్ కి అధికారాలు చేజారకుండా ఉండేందుకే కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారన్నారు ఏజెన్సీలో పకృతి సంపద ను లూటీ చేస్తూ ఇసుక మాఫియా పేరుతో దోపిడీ జరుగుతుందన్నారు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూదందా సెటిల్మెంట్లుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు దళిత బంధు పథకం పారదర్శకత పాటించకుండా అధికార పార్టీ నాయకులు అమ్ముకున్నారని అన్నారు కోట్ల రూపాయల అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడీ జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆరంభ సూరత్వంగా మారాయి అన్నారు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో అవినీతి జరిగిందన్నారు గృహలక్ష్మి పథకం అమలు చేయడంలో అపహాస్యమైందన్నారు అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి వాలన్నారు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఆరకొరగా నిర్మించినప్పటికీ నివాసయోగ్యంగా లేవని, బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, టీవీ ఎంవి ప్రసాద్, ఉపతల నరసింహారావు, నందం ఈశ్వరరావు, సుధాకర్, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, రాజు, సత్యవతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందుల పిచికారిలో జాగ్రత్తలు తీసుకోవాలి...

రైతు వేదికలో రైతులందరికీ రక్షణ దుస్తులు పంపిణీ..



చిగురుమామిడి జనవాహిని ప్రతినిధి :- కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ రైతు వేదికలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బి. సి.ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల రైతులు,రైతు కూలీలకు పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ సందర్భంగా రైతులు పురుగుమందు పిచికారి చేసే సమయంలో తప్పనిసరిగా తలకి హెల్మెట్, ముక్కుకి మాస్కు కళ్ళకు అద్దాలు, చేతులకు గ్లౌస్లు, శరీరాన్ని మొత్తం కప్పి ఉంచే విధంగా నిండుగా ఉండే దుస్తులు ధరించి పిచికారి చేయాలని, పిచికారి సమయంలో గర్భిని, బాలింతలు ఆ ప్రదేశానికి వెళ్లొద్దని,పిచికారి చేసేవారు 18సంవత్సరాలు పైబడిన వారే పిచికారి చేయాలని, శిక్షణ నైపుణ్యం, ఆరోగ్యంగా ఉన్నవారే స్ప్రే చేయాలని, పిచికారి చేసేటప్పుడు ఒక్కటే పురుగుమందు వాడాలని, వాడిన పురుగు మందును మళ్లీ మళ్లీ వాడరాదని, రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, ఖాళీ పురుగుమందు డబ్బాలను సరైన పద్ధతిలో నాశనం చేయాలని,14సంవత్సరాలలోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించరాదని, కూలీలకు వేతన చట్ట ప్రకారము వేతనం ఇవ్వాలని, మోనోక్రోటోపస్ లాంటి అత్యధిక విషపూరితము కలిగి ఉన్న ఎరుపు రంగు గుర్తు కలిగిన పురుగుమందులను వాడరాదని, రైతులు పిచికారి చేసేటప్పుడు రక్షణ దుస్తులు ధరించకపోతే పురుగుమందు ప్రభావానికి గురై రకరకాల జబ్బులు,క్యాన్సర్లు, ఆరోగ్య సమస్యలువస్తాయని తెలపడం జరిగింది.రైతులందరికీ రక్షణ దుస్తులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి సతీష్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్ సింధు,ఏఈఓ శ్రీనివాస్, సమన్వయకర్తలు రమేష్, జితేందర్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు...



కరీంనగర్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున,ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృశ్య సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ తో పాటు పోస్ట్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమం చేయాలన్నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు.గ్రామాల్లో అక్రమంగా మద్యం క్రయవిక్రయాలు చేపట్టిన సమాచార ఇవ్వాలని,మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయిస్తూ పట్టుబడిన ఐదుగురు పై కేసు నమోదు చేసి,మరికొంతమందిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు చెప్పారు.

# యాకూబ్ సాహెబ్ స్మశాన సమాధులను కాపాడండి

అక్టోబర్:21: కడప నగరంలో కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూయాకూబ్ సాహెబ్ మసీదు మరియు స్మశానము ఏర్పడి 150 సంవత్సరాలు కావస్తుంది. కరోనా సమయంలో కూడా ఈ స్మశానంలో కులాలకు మతాలకు అతీతంగా మృతదేహాలు ఖననం చేశారు. ముస్లింల మత విశ్వాసాల ప్రకారం చనిపోయి సమాధి చేయబడిన వారి ఆత్మలకు అంతిమ దినాన ప్రళయ దినాన అల్లాహ్ వారి ఆత్మలను సమాధులలో నుండి లేపి వారి పాప పుణ్యములను లెక్కించి వారికి స్వర్గ నరకాలను ప్రాప్తింప చేస్తాడు. అంతవరకు వారి ఆత్మలు సమాధుల్లో నిర్దిస్తుంటాయని మత విశ్వాసము.అయితే కడప నగరపాలక సంస్థ వారు రోడ్ల విస్తరణలో భాగంగా మసీదుకు చెందిన స్మశాన గోడను 12 అడుగుల మేర లోపలికి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు ఈ నిర్ణయాన్ని అంగీకరించకుండా పలుసార్లు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా గారికి అధికారులకు తెలియ చేయడం జరిగింది. అయినా ప్రభుత్వం ఏడు కోట్ల 80 లక్షల రూపాయలు నష్టపరిహారంగా వక్ఫ్ బోర్డు కు కేటాయించారు. కానీ ఎన్ని కోట్లు ఇచ్చినా సమాధులను తొలగించే ప్రసక్తే లేదంటూ ముస్లింలు అంగీకరించలేదు. అయినా వినకపోవడంతో మసీదు వద్ద పార్టీలతో నిమిత్తం లేకుండా ముస్లింలు



పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం కమిషనర్ గారితో జరిగిన ముస్లిం మత పెద్దలతో జరిగిన చర్చలలో కలెక్టర్ గారు మరియు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి అందరి ఆమోదం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కానీ అధికారులు మసీదు కమిటీ వారికి తెలుపకుండా అనుమతి లేకుండా ఆదరాబాదరగా కడప ఎం.ఆర్.ఓ శివరామిరెడ్డి గారు, కడప నగరపాలక సంస్థ ఏసిపి నాగేంద్ర ఇతర అధికారులు అనుమతి లేకుండా స్మశానమంతా కలియతిరిగారు. వీడియో తీస్తున్న మసీదు వారిని కసురుకున్నారు వారించారు. ఈ విషయాన్ని మేము ముక్తకంఠంతో ఖండిస్తున్నాము. సమాధులను చెరపకూడదని మత విశ్వాసాలకు భంగం కలిగించకూడదని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉంది అయినా మా మత సాంప్రదాయాలకు భంగం కలిగించే ఎటువంటి చర్యనైనా మేము అంగీకరించం సమాధులు తొలగింపు చేయ కూడదంటూ ఈ సందర్భంగా మీడియా ద్వారా అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో అమీర్ బాబు, ఎస్ ఏ సత్తార్, నాసిర్, అహ్మద్ అలీ ఖాన్, సలావుద్దీన్, మైనారిటీ రైట్స్ ఫోరమ్. రాష్ట్ర అధ్యక్షుడు. షేక్ .దస్తగిరి, అక్రమ్, షా మహమ్మద్, ఇమ్రాన్, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు..

# మదనపల్లెలో అట్టహాసంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేసిన చమర్తి జగన్ రాజు

అక్టోబర్:21: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పూర్వ అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి కి ఘనంగా వీడ్కోలు పలికిన టిడిపి శ్రేణులు జగన్ రాజు సౌమ్యుడు విద్యావ ం తులు, క్రమశిక్షణ గల టిడిపి కార్యకర్త కావడంతోనే పార్టీ నేడు అధ్యక్షులుగా నియమించింది టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి టిడిపి కార్యకర్తలకు జగన్ రాజు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అందరి సహకారంతో టిడిపి అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తా కార్యకర్తలకు అందుబాటులో ఉంటా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ రాజు ఒక సామాన్య కార్యకర్త అయిన తనకు పార్టీ తన సేవలను గుర్తించి ఈరోజు పార్లమెంట్ అధ్యక్షులు గా నియమించడం పట్ల తాను టిడిపి అధినేత నారా చంద్రాబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్న నాయుడు గార్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా తన పై ఉన్న తమ్మకంతో తనను పార్లమెంట్ అధ్యక్షులుగా చేసిన టిడిపి అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయను



రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేసి చంద్రబాబు నాయుడు సీఎంగా చేసుకోవాలి ప్రమాణస్వీకాం ంలో పాల్గొన్న టిడిపి రాజంపేట ఇన్చార్ఛ్ బత్యాల చెంగల్ రాయుడు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్ కస్తూరి విశ్వనాథ్ నాయుడు మదనపల్లె టిడిపి ఇన్చార్జ్ దమ్మలపాటి రమేష్ టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు రాయచోటి టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్ తాజ్ జనసేన పార్టీ రాజంపేట నాయకులు అతికారి దినేష్ టిడిపి నాయకులు మద్దిపట్ల సూర్యప్రకాష్ నాయుడు బీసీ పార్లమెంట్ నాయకులు సురేంద్ర యాదవ్ తోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ చలనా లో కోట్లలో మహాకుంబకోనం

అక్టోబర్: 21: ఏపీలో ట్రాఫిక్ ఈ-చలా నాల రుసుముల దుర్విని యో గం వ్యహారం కలకలం సృష్టి స్తోంది. వాహనదారులు చెల్లిం చిన చలానాల సొమ్ము పక్కదారి పట్టినట్లు పోలీసులు అధికారికంగా ప్రకటించారు. మాజీ డీజీపీ సాంబశివరావు అల్లుడు కొమ్మిరెడ్డి అవినాష్ ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా తేల్చారు. అవినాష్‌కు చెందిన డేటా ఎవాల్వ్ సంస్థ ఆస్తులను గుర్తించి వాటి క్రయవిక్రయాలకు తావులేకుండా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు లేఖలు రాశామని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు తెలిపారు.

టాఫిక్ పోలీసులు నమోదు చేసిన కేసులకు సంబంధించి జరిమానాలకు సంబంధించిన ఈ-చలానాల రూపంలో డీజీ అకౌంట్‌కు నాలుగు పేమెంట్ గేట్‌వేల నుంచి జమవుతుంది.అయితే ఇందులో డేటా ఎవాల్వ్ సంస్థకు చెందిన రేజర్ పే ఖాతా నుంచి డీజీ ఖాతాకు డబ్బులు జమయ్యేలా ఒప్పందం ఉంది. కానీ ఆ సంస్థ సాఫ్ట్‌వేర్‌లో రేజర్‌పే యాప్‌ను క్లోనింగ్ చేసి రేజర్ పీఈ యాప్‌ను రూపొందించి.. ఆ సొమ్ము తమ సొంత ఖాతాకు జమయ్యేలా అక్రమాలు చేసింది. ఈ విషయంలో శాఖాపరంగా ఆడిట్ నిర్వహణ లోపం ఉందని..




డబ్బుల చెల్లింపుల్లో ఇప్పటి వరకు రూ.36.53 కోట్లు దుర్వినియోగమైందని గుర్తించామని తెలిపారు డీజీ

# బకాయి.. బారెడు!

- ఉద్యోగులకు జగన్ సర్కారు 31,519 కోట్లు బాకీ
- పీఆర్సీ, కరువు భత్యాలు రూ.18,000 కోట్లు
- రెండు కొత్త డీఏల బకాయి రూ.7,000 కోట్లు
- వైద్య బిల్లులు, ఈఎల్స్ పెండింగ్ 2,800 కోట్లు
- సీపీఎస్ కంట్రిబ్యూషన్ బాకీ రూ.3,719 కోట్లు
- ఏనెలకానెల వేతన జీవుల జీతాలకే దిక్కులేదు
- ఇన్ని వేల కోట్ల బకాయిలు ఇచ్చేనా?

●సర్కారు తీరుపై ఉద్యోగుల్లో చర్చోపచర్చలు

అక్టోబర్:21: అమరావతి

2019 ఎన్నికలకు ముందు విపక్ష నేతగా ఉన్న ప్రస్తుత సీఎం వైఎస్ జగన్.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఎనలేని ప్రేమ కురిపించారు. జీతాలు సరిపోవడం లేదని, సీపీఎసతో తంటాలు పడుతున్నారని.. ఇవన్నీ తాము అధికారంలోకి రాగానే సరిచేస్తామని హామీల వర్షం కురిపించారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వేతన జీవులకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ సర్కారు రూ.31,519 కోట్ల మేర చెల్లింపులు నిలిపివేసింది. వీటి గురించి కనీసం పట్టించుకోవడం కూడా లేదు. దీనిపై విరక్తి చెందిన ఉద్యోగులు సర్కారు తీరుపై నిప్పులు చెరుగుతున్నారు. సకాలంలో జీతాలకే దిక్కులేదు.. పీఆర్సీ, డీఏ, సీపీఎస్ కంట్రిబ్యూషన్, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవులు, లీవ్ ఎన్‌క్యాషమెంట్ల రూపంలో తమకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలను తమకు చెల్లిస్తుందన్న నమ్మకం ఏ కోశానా లేదని చర్చించుకుంటున్నారు. ఉద్యోగులు వారి వాట్సప్ గ్రూపుల్లో బహిరంగంగానే ఈ అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్ గెలిస్తే తమ పరిస్థితి ఎలా ఉంటుదన్న దానిపై జోకులు వేసుకుంటున్నారు. “మళ్లీ గెలిస్తే పీఆర్సీ, డీఏలు, మెడికల్ బిల్లులు ఇలాంటి మిగతా బిల్లులన్నీ మర్చిపోండి. ఏ నెలకానెల ఏ ఉద్యోగికాఉద్యోగి అప్పు తెచ్చి జీతం తీసుకెళ్లండన్న విధానం తీసుకొస్తారు” అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు కూడా ఇవ్వని సీఎం జగన్.. వారి రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచారు. 2024 ఫిబ్రవరితో పెంచిన ఆ రెండేళ్ల గడువు పూర్తవుతుంది. ఆ తర్వాత రిటైర్మెంట్లు భారీగా ఉంటాయి. ఉద్యోగులకు అందించాల్సిన ప్రయోజనాలూ భారీగానే ఉండనున్నాయి. కానీ అవేవీ జగన్ చెల్లించబోయేది లేదని, ఆయన సీఎం అయిన కొత్తలో రిటైరైన ఉద్యోగులకే ఇంకా పూర్తిస్థాయిలో ప్రయోజనాలు అందని ఉదాహరణలు అనేకం ఉన్నాయని ఉద్యోగులు చెబుతున్నారు.

ఒక్క మాటా నిలబెట్టుకోలేదు

ఒక డీఏ బకాయిని 3 విడతల్లో ఇవ్వొచ్చంటూ జీవో ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని ఉద్యోగులు చెబుతున్నారు. ఈ జీవో వచ్చి 4 ఏళ్లు దాటినా చెల్లింపులు మాత్రం జరగలేదు. కరువు ఇప్పుడైతే భత్యం ఇంకెప్పుడో ఇస్తాననడం ఉద్యోగులకు మింగుడుపడడం లేదు. కొత్త పీఆర్సీ వేస్తూ జీవో ఇచ్చారు. కానీ, ప్రభుత్వం ఇంకా పాత పీఆర్సీ బకాయిల లెక్కలే తేల్చలేదు. లెక్క తేల్చని ఈ బకాయిలను 2024 నుంచి 2027 వరకు 16 విడతల్లో ఉద్యోగులకు చెల్లిస్తారట! కేంద్రం ప్రకటించిన రెండు డీఏలను రాష్ట్రం ఇంకా ప్రకటించనేలేదు. 27 శాతం ఐఆర్ ఇచ్చి అంతకంటే తక్కువగా 23 శాతం పీఆర్సీ ప్రకటించి మిగిలిన 4 శాతాన్ని ఉద్యోగుల నుంచి రికవరీ చేయడం వారిని మరింత రగిలిస్తోంది. వారంలో సీపీఎస్ రద్దన్నారు. 220 వారాలు దాటింది. ఆ హామీకి నెరవేర్చే నా?థుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డీఏ, పీఆర్సీ బకాయిలు

2018 జూలై నుంచి 2021 డిసెంబరు వరకు ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన డీఏ, 11వ పీఆర్సీ బకాయిలు సుమారు రూ.18,000 కోట్లకు చేరుకున్నాయి. జగన్ గద్దెనెక్కిన కొత్తల్లో ఈ డీఏ బకాయిల బిల్లులను అత్యవసరంగా చెల్లించాల్సిన బిల్లులుండే గ్రీన్‌చానల్‌లో పెట్టారు. ఉద్యోగులంతా అప్పట్లో ఉబ్బితబ్బిబ్బయ్యారు. తీరా ఆర్థిక సంవత్సరం చివరి రోజు మార్చి 31 వచ్చేసరికి వాటిని చెల్లించకుండా రద్దు చేసేశారు. ఇలా వరుసగా మూడేళ్లపాటు చేయడమేకాదు, ఈ రోజు వరకు వీటిని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయలేదు. 2022 జూలై, 2023 జనవరికి సంబంధించిన రెండు డీఏలను ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించలేదు. 2022 జూలై డీఏని ఆ ఏడాది దసరాకి ప్రకటిస్తామని ప్రచారం చేశారు. 2023 దసరా వచ్చినా అతీగతీ లేదు. 2డీఏలు కలిపి ఉద్యోగులకు రూ.7,000 కోట్ల మేర ప్రయోజనాలు నిలిచిపోయాయి.

సీపీఎస్ కంట్రిబ్యూషన్లు

సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి ఒక ఏడాది కంట్రిబ్యూషన్ రూ.2,300 కోట్లు. ప్రభుత్వ వాటా కూడా ఏడాదికి రూ.2,300 కోట్లు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం ఉద్యోగుల జీతాల నుంచి కంట్రిబ్యూషన్ సొమ్ము కట్ చేస్తోంది. కానీ, ఎన్‌ఎస్‌డీఎల్‌కి చెల్లించడం లేదు.

ఇతర బిల్లులు

మెడికల్ బిల్లులు, సరెండర్ లీవులు, లీవ్ ఎన్‌క్యాషమెంట్లు, ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ ఇతర బిల్లుల రూపంలో ఉద్యోగులకు ప్రభుత్వం దాదాపు రూ.2,800 కోట్లు నిలిపివేసింది. ఉద్యోగులు తమ జీతంలో నుంచి దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును కూడా ప్రభుత్వమే వాడుకుంటోంది తప్ప వారికి సకాలంలో ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఈ బకాయిల అంశంపై ఉద్యోగులు చర్చోపచర్చలు చేస్తున్నారు. జగన్ సర్కారుకు అసలు ఇచ్చే ఉద్దేశం ఉందా? ఉంటే మాత్రం రూ.31,519 కోట్లను చెల్లిస్తుందా? అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 23 రోజుల్లో 35 లక్షల పెళ్లిళ్లు



న్యూఢిల్లీ,అక్టోబర్20 వచ్చే కార్తీక మాసంలో దేశంలో లక్షల్లో పెళ్లిళ్లు జరగనున్నాయి. కేవలం 23 రోజుల సీజన్‌లో ఏకంగా 35 లక్షల పెళ్లిళు జరగనున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. దీపావళి తర్వాత.. అంటే కార్తీక మాసం తులసి కల్యాణం తర్వాత పెళ్లిళ్ల సీజన్ మొదలవుతుంది. కాబట్టి మరి మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్లకు సంబంధించిన కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. లక్షల కోట్లలో వ్యాపారం జరుగనుంది. దాంతో వ్యాపారులు సైతం అందుకోసం ప్రత్యేకంగా సన్నాహాలు చేసుకుంటున్నారు. దీపావళి ముగిసిన వెంటనే ప్రారంభమయ్యే పెళ్లిళ్ల సీజన్‌లో లక్షల కోట్లలో వ్యాపారం జరిగి భారీగా లాభాలు వస్తాయని ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 23 నుంచి డిసెంబర్ 15 వరకు మొత్తం 23 రోజులపాటు పెళ్లిళ్ల సీజన్ కొనసాగనుంది. ఈ 23 రోజుల వ్యవధిలో మొత్తం 35 లక్షల వివాహాలు జరుగుతాయని అంచనాలు వెల్లడిస్తున్నాయి. దాదాపు రూ.4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాం ఉన్నట్లు తెలుస్తోంది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ 'క్యాట్' పరిశోధన విభాగం (క్యాట్ రిసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ) ని ఉటంకిస్తూ ఒక నివేదికను విడుదల చేశారు. ఆ నివేదిక ప్రకారం.. దేశంలోని 20 ప్రధాన నగరాల్లో వ్యాపారులు, వివాహ సేవల ప్రదాతలపై ఒక సర్వే నిర్వహించారు. ఒక్క ఢిల్లీలోనే ఈ సీజన్‌లో దాదాపు 3.5 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఢిల్లీలోనే ఈ 23 రోజుల వ్యవధిలో దాదాపు లక్ష కోట్ల వ్యాపారం జరగనుంది. గత ఏడాది ఇదే కాలంలో 32 లక్షల వివాహాలు జరిగాయి.

మొత్తం వ్యాపారం రూ.3.75 లక్షల కోట్లకు చేరింది. ఈ 23 రోజుల పెళ్లిళ్ల సీజన్‌లో దాదాపు 6 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.3 లక్షల చొప్పున ఖర్చవుతుందని అంచనా వేయగా, దాదాపు 10 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.6 లక్షల చొప్పున ఖర్చవుతుందని సీఏఐటీ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ తెలిపారు. అదేవిధంగా దాదాపు 12 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ. 10 లక్షలు, మరో 6 లక్షల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ. 25 లక్షలు, 50 వేల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.50 లక్షల చొప్పున, మరో 50 వేల పెళ్లిళ్లకు ఒక్కో పెళ్లికి రూ.కోటి లేదా అంతకంటే ఎక్కువ ఖర్చవుతుందని సీఏఐటీ అంచనాలు చెబుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్‌లో వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా వ్యాపారులు విస్తృతమైన సన్నాహాలు చేశారు. వినియోగదారుల అవసరాలను తీర్చడానికి వ్యాపారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాంక్వెట్ హాళ్లు, హోటళ్లు, ఓపెన్ లాన్‌లు, కమ్యూనిటీ సెంటర్లు, పబ్లిక్ పార్కులు, ఫామ్ హౌస్‌లు, వివాహాల కోసం అనేక రకాల స్థలాలు దేశవ్యాప్తంగా పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. ప్రతి పెళ్లిలో ఉపకరణాల కొనుగోలుతో పాటు, టెంట్ డెకరేటర్‌లు, ఫ్లవర్ డెకరేషన్‌లు, క్రాకరీ, క్యాటరింగ్ సర్వీస్, ట్రావెల్ సర్వీస్, క్యాబ్ సర్వీస్, ప్రొఫెషనల్ గ్రూప్‌లు, కూరగాయల విక్రయాలు, ఫోటోగ్రాఫర్‌లు, వీడియోగ్రాఫర్‌లు వంటి అనేక రకాల సేవల ద్వారా వ్యాపారం జోరుగా సాగనుంది.

బ్యాండ్-బాజా, షెహనాయి, ఆర్కెస్ట్రా, డీజే, ఊరేగింపు కోసం గుర్రాలు, బండ్లు, లైట్లు, అనేక ఇతర రకాల సేవల ద్వారా కూడా ఈసారి పెద్ద వ్యాపారం జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కూడా పెద్ద వ్యాపార అవకాశంగా మారిందని సర్వే నిర్వాహకులు చెప్పారు.

## వెలిగొండతోనే సమస్యలకు చెక్

అనంతపురం,అక్టోబరు20 నిత్యం కారువు కాటకాలతో బీళ్లుగా ఉన్న ఈ ప్రాంతం వెలిగొండ ప్రాజెక్టుతోనే సస్యశ్యామలమవుతుందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్ట మొదటిగా వెలుగొండప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ఇసుక కొరత సృష్టించి భవన కార్మికులకు పొట్ట కొట్టారని, చంద్రన్న ప్రమాదబీమా, సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగ కానుకలు రద్దు చేశారన్నారు. నిరుద్యోగ భృతి నిలిపివేశారన్నారు. విద్యార్థులకు విదేశీ విద్య, ఫీజు రియంబర్స్‌మెంట్ కోతలు పెట్టారని, రైతులకు డ్రిప్ సౌకర్యం, పంట నష్టపరిహారం కూడా ఇవ్వలేద న్నారు. మహిళలకు ప్రాధాన్యతఇస్తూ, ఏడాదికి మూడు సిలెండర్లు, ఆర్‌టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15,000లువంటి ప్రజాకర్షక మేనిఫెస్టోను టీడీపీ ప్రకటించిందన్నారు. టీడీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలందరికీ మేలు జరుగు తుందని టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుకు కోర్టులో న్యాయం జరగాలని కేసులు తొలగిపోవాలని పలు ప్రాంతాల్లో పూజలు చేశారు.

## గతంలోనే సంతోషం


తిరుమల,అక్టోబరు20 వయసు పైబడే కొద్దీ గతం గొప్పదన్న భావన మనిషికి పెరుగుతుంటుంది. పాత పాటల్లో జీవం తొణికిసలాడేది... సంబంధాలు బలంగా ఉండేవి... గాలి స్వచ్ఛం... నీరు శుభ్రం... ఎందరో గొప్పవారు పాతకాలంలో ఉండేవారు... ఆధునిక పరిజ్ఞానం, అత్యాధునిక వైద్య సౌకర్యాలు నేడు అందుబాటులో ఉన్నా... ఆ రోజులే నయమనిపిస్తాయి. ఏదో విధంగా మనసు గతంలోనే సంతోషం వెతుక్కుంటుంది. ప్రపంచంలోని అన్ని విషయాలు తప్పుగా తోస్తుంటాయి. అయితే, వర్తమానం అనేది. గతానికి పుట్టిన శిశువేనని మరవకూడదు. గతం తలలోను, భవిష్యత్తు చేతుల్లోను ఉంటుందంటారు. గతం ఎప్పుడో వెళ్లిపోయింది. దాన్ని మనసులో, హృదయంలో మోస్తూ మనిషి తిరగక్కర్లేదు. దాని ప్రభావానికి గురవ్వాల్సిన పనీలేదు. గతానికి ఆ జ్ఞాపకం లేదు. ఉన్నదంతా మనిషి జ్ఞాపకాల్లోనే. గతంలోనే బతకడం వల్ల కలిగే ఇబ్బందేమిటంటే- భవిష్యత్తును, యాథార్థాలను గీతలు, మరకలు పడ్డ కళ్లద్దాలతో చూసినట్లు అవుతుంది. స్పష్టత లోపిస్తుంది. ఉన్నది ఉన్నట్లు చూసే అవకాశం ఉండదు.

## ఇజ్రాయెల్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన బ్రిటన్ ప్రధాని



టెల్ అవివ్, అక్టోబర్ 20 బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ గురువారం యుద్ధ ప్రభావిత ప్రాంతం ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. హమాస్‌తో పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన రిషి సునాక్‌కు.. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాల అగ్రనేతలు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిషి సునాక్ మీడియాతో మాట్లా డారు. హమాస్‌లా కాకుండా తమ పౌరులకు ఏ హానీ జరగకుండా ఇజ్రాయెల్ అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్న విషయం తమకు తెలుసన్నారు. యుద్ధ ప్రాంతం నుంచి బ్రిటిష్ పౌరులను తరలించినం దుకు నెతన్యాహుకి ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ పౌరులే కాక పాలస్తీనియన్లు కూడా హమాస్ బాధితులని తాము గుర్తించినట్లు పేర్కొన్నారు. మానవతా సహాయం కోసం సరిహద్దులను తెరిచినందుకు సంతోషంగా ఉందన్నారు. అన్నింటికంటే మించి ఇజ్రాయెల్ ప్రజలకు సంఘీభావాన్ని తెలియజేయడానికి ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. ఇజ్రాయెల్ మాటల్లో చెప్పలేని భయంకరమైన తీవ్రవాద చర్యను ఎదుర్కొంటుందని, యునైటెడ్ కింగ్‌డమ్, తాను ఆ దేశానికి అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. కాగా పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ దాడులు, ఇజ్రాయెల్ ప్రతిదా డులతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. మరింత ప్రాంతాలకు వ్యాపించకుండా యుద్ధం వెంటనే ఆపాలని ప్రపంచ నేతలు కోరుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, అధ్యక్షుడితో సమావేశమై యుద్ధ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా చేస్తోన్న పోరులో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. యుద్ధం నేపథ్యంలో తర్వాత చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ వెంటనే నేడు బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ యుద్ధ భూమిలో అడుగుపెట్టారు.

## పుతిన్ ప్రసంగిస్తుండగా ఐరోపా ప్రతినిధులు వాకౌట్



బీజింగ్, అక్టోబర్ 20 రష్యా అధ్యక్షుడు పుతిన్ కు భంగపాటు ఎదురైంది. ఆయన ప్రసంగం మొదలుపెట్టగానే యూరప్ ప్రతినిధులు వాకౌట్ చేశారు. చైనా రాజధాని బీజింగ్‌లో ఈ సంఘటన జరిగింది. అతిపెద్ద దౌత్య కార్యక్రమాన్ని చైనా నిర్వహించింది. బెల్ట్, రోడ్ ప్రాజెక్ట్, బిలియన్ డాలర్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు చేసింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అధ్యక్షతన బుధవారం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్స్‌లో జరిగిన చైనా సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా వెయ్యి మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు. కాగా, ఉక్రె యిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా నుంచి బయటకు రాని ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాది తొలిసారి చైనాను సందర్శించారు. అణ్వాయుధాల ప్రయోగానికి సంబంధించిన బ్రీఫ్ కేస్‌ను తన వెంట తీసుకెళ్లిన ఆయన చైనా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అధికార కూటమిలో సీట్ల కల్లోలం!



ముం, అక్టోబర్ 20 మహారాష్ట్రలోని మహాయుతి (బీజేపీ, శివసేన-షిండే వర్గం, ఎన్సీపీ -అజిత్‌పవార్ వర్గం) కూటమి ప్రభుత్వంలో కుమ్ములాటలు మొదలయ్యాయి. వచ్చే ఏడాది జరగ నున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకంపై కూటమి పార్టీల మధ్య లొల్లి బయట ప డింది. క్షేత్రస్థాయిలో తమకే ఎక్కువ బలం ఉందంటూ ఎక్కువ స్థానాలను కేటాయించాలని కూట మిలోని శివసేన (షిండే వర్గం), అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ పట్టుబడుతుండటంతో బీజేపీకి తలనొప్పిగా మారింది. ఏక్‌నాథ్ షిండే వర్గం ఏకంగా 22 స్థానాలు కావాలని పట్టుబడు తోంది. మరోవైపు అజిత్ వర్గం 11 సీట్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఉన్న తాము 15 స్థానాల్లోనే పోటీ చేయాలా? అంటూ బీజేపీ ఇరు పక్షాలపై గుర్రుగా ఉన్న ట్టు తెలుస్తోంది. మిత్ర పక్షాలను ఎలా సముదాయించాలో తెలియక బీజేపీ తలలు పట్టుకుంటోంది.

బీజేపీ, శివసేన (షిండే వర్గం) మధ్య తాజాగా సీట్ల పంపకాలపై జరిగిన చర్చలో తమకు 22 ఎంపీ స్థానాలను కేటాయించాల్సిందేనని షిండే వర్గం పట్టుబడినట్టు సమాచారం. 'గత లోక్‌సభ ఎన్నికల్లో శివసేన 18 స్థానాల్లో గెలుపొందింది. నలుగురు అభ్యర్థులు స్వల్ప తేడాతో ఓడిపోయారు. అందుకే తమ బలానికి తగ్గట్టుగా 22 స్థానాలను మాకు ఇవ్వాలి' అని షిండే వర్గానికి చెందిన ఓ సీనియర్ నేత తెలిపారు. అయితే షిండే వర్గం డిమాండ్‌ను బీజేపీ నేతలు తప్పుబట్టారు. 'షిండే వర్గానికి 22 సీట్లు, అజిత్‌పవార్‌కు 11 సీట్లు కేటాయిస్తే మాకు మిగిలేదేంటి? 48 సీట్లలో 15 సీట్లా? అది ఎలా సాధ్యపడుతుంది' అని బీజేపీ సీనియర్ నేత పేర్కొన్నారు.

బిల్లు కట్టకుండా తప్పించుకునేందుకు

## గుండెపోటు నాటకం

స్పెయిన్‌: హోటల్‌కు వెళ్లి నచ్చిన ఆహారం ఆర్డర్ చేసి సుష్టుగా భోంచేస్తాడు. ఆ తర్వాత వెయిటర్ బిల్లు తీసుకురాగానే గుండెపోటు వచ్చినట్లు అభినయిస్తూ సిబ్బందిని కంగారుపెట్టిస్తాడు. అత్యవ సరంగా ఆసుపత్రికి వెళ్లాలంటూ హడావుడి చేసి బిల్లు కట్టకుండా జారుకుంటాడు. స్పెయిన్‌లో జరిగిన ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

స్థానిక మీడియా కథనాల ప్రకా రం.. ఓ 50 ఏళ్ల వ్యక్తి కొన్ని రోజులుగా గుండె పోటు నాటకంతో 20కి పైగా రెస్టారెంట్ల సిబ్బందిని మోసం చేసి బిల్లు ఎగ్గొట్టాడు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ రెస్టారెంట్‌కు వెళ్లిన ఆ వ్యక్తి.. ఆహారం తిని అక్కడ సిబ్బంది కన్నుగప్పి తప్పించుకునే యత్నం చేశాడు.

యథాప్రకారం గుండెపోటు వచ్చిందంటూ నాటకమాడి నేలపై పడిపోయాడు. అతడు నాటకమాడుతున్నట్లు గమనించిన సిబ్బంది... పోలీసులకు సమాచారం అందించారు. వారు నిందితుడిని అరెస్టు చేశారు.

## ఆసక్తిని రేపుతోన్న బీహార్ సీఎం వ్యాఖ్యలు



పాట్నా, అక్టోబర్ 20 బీహార్ ముఖ్యమంత్రి , ఇండియా కూటమి నేత నితీశ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో తిరిగి చేరేది లేదని చెప్పు కొస్తున్న ఆయన బీజేపీ నేతలు తన స్నేహితులని, తాను బతికున్నంత కాలం వారితో స్నేహం ఉంటుందని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది నిన్న. మోతిహరిలో నితీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కలిసి పనిచేద్దాం. మిగతా పనులను పూర్తి చేయడంలో మీ సహకారాన్ని ఆశిస్తున్నా' అని అన్నారు. 'ఎవరు ఎక్కడున్నా, వీళ్లంతా నా స్నేహితులు. మా స్నేహం నేను బతికున్నంత కాలం కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నాను. చింతించకండి!' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, బీజేపీ ఎంపీ రాధామోహన్ సింగ్, పలువురు బీజేపీ నేతలు హాజరయ్యారు. మొత్తం మీద నితీష్ వ్యాఖ్యలు రాజకీ విశ్లేషకులను ఆలోచింపజేస్తున్నాయి.

## సింగరేణి కార్మికులకు దసరా బోనస్..

– ఒక్కొక్కరికి ఎంతంటే!



హైదరాబాద్: సింగరేణి కార్మికులకు దసరా జోష్ నెలకొంది. సింగరేణి లాభాల వాటాను కార్మికుల ఖాతాలో జమ చేసేందుకు అడ్డంకి తొలగింది. పండుగకు మూడు రోజుల ముందే కార్మిక ఖాతాల్లో సింగరేణి యాజమాన్యం నగదు జమ చేయనుంది.

ఒక్కొక్కరికి రూ. 1.53 లక్షల చొప్పున 42 వేల మంది కార్మికులకు లాభాల వాటాను జమ చేయనుంది. ఈ మేరకు దసరా బోనస్‌గా రూ. 711 కోట్లు విడుదల చేసింది.

శనివారం దసరా పండగ అడ్వాన్స్ కూడా సింగరేణి సంస్థ చెల్లించనుంది. కాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విధంగా సింగరేణి సంస్థ గతేడాది సాధించిన రూ.2,222.46 కోట్ల లాభంలో 32 శాతాన్ని దసరా పండుగకు ముందే చెల్లించనున్నట్టు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.53 లక్షల వరకు లాభాల బోనస్ అందనున్నట్లు ఆయన చెప్పారు.

న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు

## సుప్రీంకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 20 న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్.ఆర్ అధినేత అమిత్ చక్రవర్తిలను క్రూ రమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాలు చే స్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బి.ఆర్. గవాయ్, ప్రశాంత్ కుమా ర్ మిశ్రా ఢిల్లీ పోలీసులకు నోటిసులు జారీ చేశారు. ఈ కేసు అక్టోబర్ 30న విచారణకు రానుంది. మొదట, కోర్టు మూడు వారాల తర్వాత విచారణ తేదీని ఇచ్చింది, కానీ సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ దసరా సెలవుల తర్వాత వెంటనే కేసును జాబితా చేయాలని కోర్టును కోరారు. అతని క్లయింట్, పుర్కాయస్థకు 70 ఏళ్లు పైబడిన వారని, చాలా రోజులు నుండి రిమాండ్ లో ఉన్నారని తెలిపడంతో విచారణ తేదీని 30కి మార్చారు. ఆగస్టు 17న నమోదైన ఎఫ్ఐఆర్‌ను అనుసరించి అక్టోబర్ 3న ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం పుర్కాయస్థ, చక్రవర్తిలను అరెస్టు చేసిన విషయం విదితమే.

## త్వరలో ఒకే సిమ్‌పై రెండు వాట్సాప్‌లు



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 20 ఒకే సిమ్‌పై రెండు వాట్సాప్ ఖాతాల్లోకి లాగిన్ అయ్యే సదు పాయం త్వరలో అందుబాటులోకి రానుంది. వాట్సాప్ మాతృసంస్థ 'మెటా' సీఈవో మార్క్ జుక ర్‌బర్గ్ ఈ విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక సిమ్‌పై రెండు వాట్సాప్ ఖాతాల్ని కలిగి ఉండటా నికి అవకాశం లేదు. రెండో సిమ్ లేదా రెండో ఫోన్ వాడాల్సిందే. ఒకే ఫోన్‌లో ఒకే యాప్‌లో రెండు వాట్సాప్ ఖాతాల్ని వాడుకునే సరికొత్త ఫీచర్‌ను తెస్తున్నామని, ఇది ఆండ్రాయిడ్ యూజర్లకు మరికొ ద్ది రోజుల్లో అందుబాటులోకి వస్తుందని జుకర్‌బర్గ్ తెలిపారు. వాట్సాప్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి కొన్ని సెక న్లలో రెండో అకౌంట్‌ను ఓపెన్ చేయవచ్చునని, రెండు ఖాతాలకు ప్రైవసీ, నోటిఫికేషన్ సెట్టింగ్స్ ఒకే విధంగా ఉంటాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది.

## 'ఆర్ఆర్‌టీఎస్' రైళ్లకు నమోభారత్‌గా నామకరణం




న్యూఢిల్లీ,అక్టోబర్ 20 దేశంలో తొలిసారిగా ప్రవేశపెడుతున్న రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్) సెమీ హైస్పీడ్ రైళ్లకు 'నమో భారత్'గా నామకరణం చేసినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ-ఘజియాబాద్- మీరట్ కారిడార్‌లోని 17 కిలోమీటర్ల సెక్షన్‌ను ప్రధాని మోడీ శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈనెల 21 నుంచి ఇవి ప్రజలకు అందుబాటులోకి రానున్న ట్టు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. 180 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసే ఇవి ప్రతి 15 నిమిషాలకు ఒకటి అందుబాటులో ఉంటాయని పీఎంవో తెలిపింది.

# సంపాదకీయం

## అన్నివర్గాలకు చేరువయ్యేలా బిజెపి వ్యూహం

గత పదేళ్ల బిజెపికి..గతంలో ఉన్న బిజెపిని పోల్చిచూస్తే దేశంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అన్ని వర్గాలను, ప్రాంతాలను ఆకట్టుకోవడంలో బిజెపి నాయకత్వం విజయం సాధించింది. దీనికితోడు భారీతయుల ఏకీకరణ మంత్రం బాగా పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాలను పరిశీలిస్తే ఈ దేశం ఏకీకరణపై నిరంతరం సోషల్ మీడియా చురుకుగా పనిచేస్తోంది. అలాగే కులరహిత సమాజం కోసం పనిచేయడం ద్వారా ఏకీకృత భారతాన్ని సాధించాలన్న సంకల్పం కూడా కనిపిస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలో కులాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుపోయేలా చేస్తున్న ప్రయత్నాలను గమనించ వచ్చు. గతంలో పలు పార్టీలకు ఉన్న ఓటు బ్యాంకును బిజెపి క్రమంగా దెబ్బతీస్తూ వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న వేళ ..కులగణన పేరుతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న పార్టీలకు చెక్ పెట్టింది. ఈ విషయంలో మోడీ కులగణను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది భారతీయ సమాజాన్ని చీలుస్తుందని ప్రకటించారు. మరోవైపు కలురహిత సమాజం కావాలని డిమాండ్ చేస్తున్న పార్టీలన్నీ తమ స్వార్థ రాజకీయాల కోసం ఇప్పుడు కులగణనను తెరపైకి తెచ్చాయి. అయితే అన్నివర్గాలను దరిచేర్చు కోవడం ద్వారా



బిజెపి ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో గతంలో ఉన్న బిజెపికి..నేటి బిజెపికి స్పష్టమైన తేడాను గమనించవచ్చు. ఒకప్పుడు అగ్రవర్ణాల పార్టీగా ఉన్న బిజెపి ఇప్పుడు అందరి పార్టీగా అవతరిం చింది. ఇది కాంగ్రెస్ తదితర పార్టీలకు మింగుడు పడడం లేదు. బిసి కులానికి చెందిన మోడీఈ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకప్పుడు బ్రాహ్మణ, వ్యాపారవర్గ పార్టీగా ముద్ర పడిన భారతీయ జనతాపార్టీ బీసీలకు అండగా నిలిచింది. ఆ పార్టీలో ఇప్పుడు అనేకులు బిసివర్గానికి చెందిన నేతలు ఉన్నారు. తెలంగాణను తీసుకుంటే బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, కుమార్‌లకు పార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఎపిలో సోము వీర్రాజును అధ్యక్షుడిని చేసింది. బీసీలకు సాధికారత ఇచ్చే పార్టీ అని రుజువు చేసుకుంది. బీసీలు అధికంగా ఆకర్షితులవుతున్న పార్టీగా బిజెపి గుర్తింపు పొందింది. హిందూత్వ రాజకీయాలను కొనసాగిస్తూనే దేశంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచే పార్టీగా నిలిచింది. రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతులుగా చేసి మంచి గౌరవాన్ని పొందింది. బీసీల ఉద్వేగాలను సంతృప్తి పరచడమే కాక, వారికి రాజకీయ అండ కల్పిస్తోంది. తెలంగాణలో జిల్లా కేంద్రాలలో,చిన్న పట్టణాలలో యువకులు బీజేపీపై ఆకర్షణతో ఉన్నారన్నది సుస్పష్టం.ఇలాంటి యువకుల ఉత్సాహాలకు బిజెపి రాజకీయ అండదండలు కల్పిస్తోంది. మున్నూరు కాపు, ముదిరాజ్, గౌడ, యాదవ కులాల యువకులు ఆ పార్టీ కార్యకర్తల్లో అధికంగా ఉన్నారు. ఈ మధ్య ఈటల రాజేందర్ నిర్వహించిన ముదిరాజ్ సభకు లభించిన ఆదరణ అంతాఇంతా కాదు. ఇది కేవలం కుల సమీకరణగా చూడరాదు. బిసి నాయకులకు లభిస్తున్న ఆదరణగా చూడాలి. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని మీడియా బల్లగుద్ది చెబుతున్నా యువత మాత్రం బిజెపి వైపు ఆకర్శితులు అవతున్నారు. ఈటల రాజేందర్ లాంటి నేతు బిజెపిని వదిలిపెట్టకుండా ఉండడానికి కారణం కూడా బీజేపీ ఇస్తున్న ప్రాధాన్యంగానే గుర్తించాలి. బిజెపికి ఒక వ్యూహముంది, అందులో ఈటల లాంటి నేతలకు స్థానముందని రుజువు చేసింది. బీజేపీ ప్లాన్ ప్రకారం, ఆ పార్టీ 20కి పైగా సీట్లు సంపాదించి, ప్రభుత్వ నిర్మాణంలో కీలకపాత్రధారి కావాలన్న ప్లాన్‌లో ముందుకు సాగుతోంది. అది సాధ్యం కాక పోయినా, కాంగ్రెస్ మాత్రం గెలవకుండా చూడాలన్న ప్రణాళిక కూడా బిజెపి వ్యూహంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ బీసీ టికెట్లు 34 నుంచి 28కి, అటునుంచి ఒకటో రెండో కిందికి దిగిపోతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన జాబితాలో ఇచ్చిన పన్నెండు సీట్లలో నాలుగైదు పాతవే. ఎటూ గెలవని సీట్లను బీసీలకు ఇచ్చే ఆనవాయితీ ఈసారి కూడా కొనసాగింది. బీసీలకు ఈ సారి కూడా బొటాబొటి సీట్లతో సరిపెట్టంది. ఈఎన్నికలు జీవన్మరణ పోరాటం వంటివే అయినా తన పాతపద్ధతి లోనే సీట్ల కేటాయింపు సాగించింది. ఓటర్లలో సగానికిపైగా వెనకబడిన సామాజిక వర్గాలవారే ఉన్నారు, వారు మునుపటి వలె తమ ఓటు విలువ గురించి బాగా తెలుసు. పార్టీని నమ్మితే వారే గెలిపిస్తారన్న స్పృహ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి కలగడం లేదు. జాతీయస్థాయిలో పార్టీ నాయకత్వమేమో, మహిళా కోటాలో కూడా ఓబీసీ వాటాను సాధ్యం చేస్తామని అంటుంది, రాష్ట్రస్థాయిలోనేమో, ఆచరణాత్మకత సాకుతో, పూర్తి భిన్నమయిన వైఖరి చూపిస్తుంది. ఇదే బిజెపికి కలసి వచ్చేలా ఉంది. దళితులు,బిసిలకు టిక్కెట్లు కేటాయించడంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు పెద్దగా పట్టించుకోవడం లేదన్నది నూటికి నూరుపాళ్ళు నిజం. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల మీద డిక్లరేషన్లు ప్రకటిస్తూ పోతోంది.విద్యా ఉద్యోగాల్లో బీసీలకు పార్టీ టెకెట్లు ఇవ్వడానికి అదే పార్టీ తటపటాయి స్తోంది. బిసిలు, ఇతర సామాజిక వర్గాలకు టిక్కెట్లు ఇవ్వడంలో ఒక కుటుంబంలో ఒకరికే టికెట్ అన్న జనాభాలెక్కలు తీస్తామని చెప్పడం తప్ప, దానిని ఆచరణలో మాత్రం చూపడం లేదని తేలిపోయింది.

# సామాజికవర్గాలకు దూరంగా ప్రధాన పార్టీలు

## ఆయా వర్గాలకు సీట్ల కేటాయింపుల్లో పక్షపాతం




హైదరాబాద్,అక్టోబర్20 దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన తరవాతనే బిసిలకు, ఎస్సీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం దక్కింది. వారికి ఉన్నత పదవులు దక్కాయి. అసెంబ్లీ, పార్లమెంటుల్లో సీట్లను కేటాయించారు. ఆ తరవాత అదే ఒరవడిని టిడిపి కొనసాగించింది. కాంగ్రెస్ ఎంత చెప్పినా ఈ విషయంలో వెనకబడిందనే చెప్పాలి. బిఆర్ఎస్ కూడా అదే పంథాను సాగిస్తోంది. ఈ రెండు పార్టీల్లో అగ్రవర్ణాలు అదికూడా రెడ్డి, వెలమ సామాజిక వర్గాలకే పెద్దపీట వేయడం జరుగుతోంది.1978 ఎన్నికల్లో తెలంగాణ నుంచి 27 మంది బీసీ అభ్యర్థుల గెలుపొందారు. ఆ తరువాత ఆ రికార్డు దాటలేదు. కాంగ్రెస్ కానీ, కమ్యూనిస్టు పార్టీలు కానీ, అనేక చిన్నా చితకా పార్టీలు కానీ, మొన్నటి దాకా బీజేపీ కానీ బీసీ ప్రాతినిధ్యం మీద దృష్టి పెట్టిన దాకలాలు పెద్దగా కానరావు. ఉద్యమం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్న తరువాత కూడా బిఆర్‌ఎస్ పెద్దగా ఈ వర్గాలను పట్టించుకోలేదు. ఉద్యమపార్టీ అని చెప్పుకునే పార్టీ కూడా, పెద్ద సంఖ్యలో ప్రాబల్యకులాలకే టికెట్లు ఇస్తూ వచ్చింది తప్ప, బడుగులకు అధిక అవకాశాలు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్ర మొదటి అసెంబ్లీలో కేవలం 20 మందే బీసీలు ఉన్నారని గుర్తించాలి. అందులో అధికార పార్టీ నుంచి 15 మంది గెలిస్తే, మరో ముగ్గురిని ఇతర పార్టీలనుంచి ఎన్నికైన వారు ఉన్నారు. సగం మించిన జనాభాకు ప్రాతినిధ్యం ఆరోవంతు మాత్రమేనని ఈ లెక్కల వల్ల తెలుసుకోవాలి. 2018లో ఏర్పడిన అసెంబ్లీలో 23 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉండగా, పందొమ్మిది మందిని టీఆర్ఎస్ సొంతంగా గెలిపించుకుంది. అసెంబ్లీలో ఆ పార్టీ బలం రీత్యా చూస్తే నాలుగోవంతు మాత్రమే బీసీలు. ఈ ఎన్నికలకు విడుదల చేసిన జాబితాలో బీఆర్ఎస్ 22 మంది బీసీలకు టిక్కెట్లు ఇచ్చింది. దాని కంటె మూడో నాలుగో ఎక్కువ ఇచ్చి మమ అందామని కాంగ్రెస్ చూస్తోంది. 2018లో ఇచ్చిన 26 సీట్లను మించి ఇప్పుడు ఇవ్వడం కనీస మర్యాద కాబట్టి 27, 28 అన్న సంఖ్యలు ఊహాగానాల్లో వినిపిస్తున్నాయి. బీజేపీ మాత్రం ఉదారంగా నలభై దాకా ఇవ్వబోతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఆశ్చర్యం ఏమిటంటే, తెలంగాణ అధికార సామాజిక వర్గానికి బీఆర్ఎస్ ఇచ్చిన సీట్ల కంటె కాంగ్రెసే ఎక్కువ ఇవ్వబోతోందని ప్రచారం అయితే చేస్తున్నారు. తెలంగాణలో రాజకీయరంగంలో మంచి ఉనికి, గ్రామీణ స్థాయిలో మంచి పట్టూ కలిగిన రెండు బీసీ కులాలు మున్నూరు కాపు, ముదిరాజ్‌ల మీద బీజేపీ కేంద్రీకరిస్తోంది. రాష్ట్ర బీజేపీలో ఆ రెండు కులాలకు చెందిన నాయకులు కీలకస్థానాలలో ఉన్నారు. ఈ రెండు కులాల వారు కాక, ఇతర బీసీ కులాలకు చెందిన యువక శ్రేణుల సహాయంతో కొన్ని స్థానాలలో గెలవడం, మరి కొన్ని స్థానాలలో 20 వేల నుంచి 30 వేల ఓట్లను సంపాదించి, ఫలితాలను ప్రభావితం చేయడం బీజేపీ వ్యూహం కావచ్చు. వీలయిన చోట్ల తాను గెలవడంతో పాటు, తక్కిన చోట్ల ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చడం బీజేపీ లక్ష్యాలకు అనుగుణమైన వ్యూహంగా చూడాలి. ఈ సమయంలో కాంగ్రెస్ కీలకమయిన బీసీ ఓట్లను దూరం చేసుకుంటున్నది. సీనియర్ బీసీ నేతలను అవమానిస్తున్నది. బీసీలకు ఎక్కువ సీట్లు కావాలని పోరుపెడుతున్న నేతలను ఈసడించు కుంటున్నది. నాయకత్వ స్థానాలలో ఉంచి, కీలకబాధ్యతలు అప్పగించిన బీసీ నేతలలో కూడా చొరవను ప్రోత్సహించలేకపోతున్నది. కర్ణాటకలో విజయానికి దోహదం చేసిన సామాజిక న్యాయ సంస్థల సమన్వయాన్ని పూర్తిగా విస్మరించింది. ఒకవైపు ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత ప్రస్ఫుటంగా ప్రకటితమవుతున్నప్పటికీ ఆయా వర్గాలరను తన వైపు మళ్లించుకోవడంలో తెలంగాణ కాంగ్రెస్ విఫలమవుతోంది. తెలంగాణ సమాజం ఇంకా మునుపటి వలెనే దొరలకు గొడుగులు పడుతుందనుకుంటే పొరపాటే కాగలదు. రాష్ట్ర అధికారశ్రేణి మీద జనంలో విముఖత ఏర్పడడానికి విచ్చలవిడిగా పెరిగిన ధనసంస్కృతి, అవధులు మీరిన భూస్వామ్య అహంకారం కారణంగా చూడాలి. ఈ క్రమంలో ఆయా వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చివుంటే ప్రజల్లో మంచి పేరు వస్తుంది. లేకుంటే ఓటర్లుగా వారు తమ సత్తా చూపడం ఖాయం.

# రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి అగ్గి రాజేసిన గెహ్లాట్ వ్యాఖ్యలు

జైపూర్, అక్టోబర్ 20: వచ్చే నెలలో(నవంబర్) జరగబోయే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దేశంలో రాజకీయ వేడిని పెంచాయి. ప్రధాన పార్టీలన్నీ, అభ్యర్థుల ఎంపిక, ప్రచారాల్లో మునిగిపోయాయి. మిజోరాం, తెలంగాణలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ ఉన్నప్పటికీ. మధ్య ప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోరు నెలకొని ఉంది. ఈ మూడింటిలో రెండు రాష్టాల్లోన్రూ( చత్తీస్‌గఢ్, రాజస్థాన్) కాంగ్రెస్ అధికారంలో ఉంది. 200 స్థానాలున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడుతలో ఎన్నికలు జరగనున్నాయి. డి సెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాజాగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన ప్రధాన ప్రత్యర్థి, కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్‌ని పరోక్షంగా టార్గెట్ చే స్తూ విమర్శలు గుప్పించారు. దేవుడి దయతో తనను నాలుగోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు ఒక మహిళా తనతో చెప్పారని అన్నారు. తాను ఈ సీఎం పదవిని వదిలిపెట్టా లని అనుకుంటున్నాప్పటికీ.. అది అతన్ని విడిచెపెట్టడం లేదని ఆమెతో చెప్పినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తనని విడిచిపెట్టదు కూడా అని చెప్పారు. తనలో ఏదో ఉందని, అందుకే పార్టీ హైకమాండ్ తనను రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి మూడుసార్లు ఎంపిక చేసిందని అన్నారు. అయితే..హైకమాండ్ తీసుకునే ఏ నిర్ణయమైనా అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. సోనియా గాంధీ జాతీయ అధ్యక్షురాలు అయ్యాక ఆమె తీసుకున్న తొలి నిర్ణయం తనను సీఎం చేయడమేనని చెప్పారు. అదే విధంగా కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేయ డలో ఎందుకు జాప్యం చేసిందన్న ప్రశ్నకు గెహ్లాట్ స్పందిస్తూ.. ప్రతిపక్ష బీజేపీ మాత్రమే ఆ విష యంపై చింతిస్తోందని కౌంటర్ వేశారు. తాము పోట్లాడటం లేదని బీజేపీ ఆందోళన చెందు తోం దని చురకలంటించారు. అందరి అభిప్రాయాలను పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పా రు. తాను సచిన్ పైలట్ మద్దతుదారులతో కూడా మాట్లాడుతున్నానని, వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటున్నానన్నారు. నిర్ణయాలు సజావుగా జరుగుతున్నాయని, అందుకే బీజేపీకి టెన్షన్ మొదలైందన్నారు. ఒకవేళ మంచి ప్రత్యామ్నాయాలు దొరికితే.. కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అభ్యర్థుల్ని మారుస్తుందని గెహ్లాట్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ఎలాంటి చీలికలు లేవని, తాను క్షమించు, మరచిపో మంత్రాన్ని అనుసరిస్తున్నానని చెప్పారు. ఇంతకుముందు రాజస్థాన్‌లో కాంగ్రె స్ తిరిగి అధికారంలోకి వస్తుందని పైలట్ చెప్పడంతో.. అతని క్యాంప్‌లోని సభ్యులకూ టికెట్లు లభి స్తాయన్న వార్తలు వస్తున్నాయి. కాగా గతంలో.. గెహ్లాట్, ఆయన మాజీ డిప్యూటీ పైలట్ నేతృత్వం లోని క్యాంపుల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020లో గెహ్లాట్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా పైలట్ తన



క్యాంప్‌తో కలిసి తిరుగుబాటు చేసినప్పుడు.. కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపుగా కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చింది. అయితే కాంగ్రెస్ హైకమాండ్ రాజస్థాన్ ప్రభుత్వాన్ని కూలడం నుంచి కాపాడింది. అందుకే.. అవకాశం దొరికినప్పుడల్లా పైలట్‌పై అశోక్ గెహ్లాట్ విరుచుకుపడుతుం టారు. ఇప్పుడు మరోసారి అతనిపై మండిపడుతూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ రాజస్థాన్ మినహా నాలుగు రాష్ట్రాలకు కనీసం తమ తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఒక్కరాజస్థాన్‌ను మాత్రం హోల్డ్‌లో పెట్టింది. అధికార పార్టీ కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడు దల చేయకపోవడం పెద్ద విషయమనే చెప్పాలి. సీఎం అశోక్ గహ్లోత్, రెబల్ ఎమ్మెల్యే సచిన్ పైలట్ మధ్య ఉన్న ఘర్షణ కారణంగా అభ్యర్థుల జాబితాను బహిర్గతం చేయడంలో జాప్యం జరుగుతోందని భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్ దిశగా ప్రయోగించిన హుతి క్షిపణులను కూల్చేసిన అమెరికా నౌకాదళం..!

యెమన్ తీరం నుంచి ఇరాన్ మద్దతున్న హుతి మిలిటెంట్లు ఇజ్రాయెల్ దిశగా ప్రయోగించిన క్షిపణులను అమెరికా యుద్ధ నౌక కూల్చేసింది.

ఈ విషయాన్ని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ వెల్లడించారు. యూఎస్ఎస్ కార్ని సుమారు మూడు క్షిపణులను గాల్లోనే పేల్చేసిందన్నారు. దీంతోపాటు పలు డ్రోన్లను కూడా హుతి మిలిటెంట్లు ప్రయోగించారని వివరించారు. "ఈ ఘటనతో మధ్యప్రాశ్చ్యంలో మేము సిద్ధం చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఎంత కచ్చితత్వంతో పనిచేస్తున్నాయో తెలిసింది. ఆ ప్రాంతంలో తలెత్తే ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొని మా, మా భాగస్వా ముల ప్రయోజనాలను కాపాడతాం. తాజా ఘటనలో మా దళాలకు ఎటువంటి ప్రాణనష్టం చోటు చేసుకోలేదు. అటువైపు నష్టం ఏమైనా జరిగిందో తెలియలేదు" అని రైడర్




పేర్కొన్నారు. వారు కచ్చితంగా ఎటువంటి క్షిపణులు, డ్రోన్లను ప్రయో గించారో తెలియాల్సి ఉంది. ఈ క్షిపణులు యెమన్ భూభాగం నుంచి ఇజ్రాయెల్‌లో లక్ష్యాల దిశగా వెళు తున్నట్లు భావిస్తున్నామని ఆయన చెప్పారు. యూఎస్ఎస్ కార్ని గురువారం సూయజ్ కాల్వ మీదుగా ఎర్ర సముద్రంలోకి వచ్చింది.

**ఏమిటీ ద్విదేశ పరిష్కారం!**

సిరియాలోని అల్-తన్ఫ్ సైనిక స్థావరంపై బుధవారం డ్రోన్ల దాడి జరిగిందని పెంటగాన్ ప్రతినిధి వెల్లడించారు. ఒక డ్రోన్‌ను తాము కూల్చేశామని.. మరో డ్రోన్ మాత్రం తమ స్థావరంపై దాడి చేయడంతో సంకీర్ణ సేనల సిబ్బందిలో ఒకరికి స్వల్ప గాయాలయ్యాయని వెల్లడించారు. ఇక ఇజ్రాయెల్-హమాస్ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ సౌదీ, యూఏఈ, కతర్ నేతలతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు. ఈ సంక్షోభంలో ఏ దేశమైనా తలదూర్చాలని యత్నించే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని రైడర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగినట్లే

## ప్రజలు ఆలోచించి ఓటేయాలి: బిగాల

నిజామాబాద్,అక్టోబర్20: దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కొట్లాటలు, అశాంతి తప్ప ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని.. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణెళిశ్ అన్నారు. మన రాష్ట్రంలో అమలు చేసిన కంటివెలుగు పథకాన్ని ఢిల్లీలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అలాగే రైతుబీమా, మిషన్ భగీరథ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఐదేండ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముందు ఆ పార్టీ నాయకులకే అర్థం కావట్లేదన్నారు. కర్ణాటకలో ఉన్నది రెండు పార్టీలేనని, అక్కడ బీజేపీకి ప్రత్యామ్నాయం లేకనే ప్రజలు దిక్కులేక కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ కుర్చీలాట ఆడుతున్నారని ఎద్దేవ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కొట్లాటలు, పొట్లాటలు, కుర్చీలాటలు తప్ప ప్రజలకు ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ పింఛన్లు రూ.400, 500 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో మాత్రం ఆసరీ పింఛన్లు రూ.2,016, రూ.4,016 ఇస్తున్నారన్నారు. ఇది తెలుసుకున్న సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలు తమకూ బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, ఇందులోని అంశాలను కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. బీఆర్ఎస్‌కు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల తర్వాత మిగిలి ఉన్న అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పూర్తి చేస్తానన్నారు.




## హిందుస్థాన్ జింక్ నికర లాభం రూ.1729 కోట్లు

దిల్లీ: వేదాంత గ్రూప్ కంపెనీ అయిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికానికి రూ.1,729 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది.గతేడాది ఇదే కాలంలో నికర లాభం రూ.2,680 కోట్లు. గతేడాదితో పోలిస్తే నికర లాభం 35.50% తగ్గింది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో వడ్డీ, పన్నులు, తరుగుదలకు ముందు ఆదాయం రూ.4,407 కోట్లుగా ఉంటే.. ఈ త్రైమాసికంలో 29% తగ్గి రూ.3,139 కోట్లుగా నమోదైంది.భారతీయ ఉక్కు దిగ్గజ కంపెనీ %జీూఔ% స్టీల్ 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో రూ.2,773 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.925 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. సెప్టెంబర్ త్రైమాసికంలో ఏకీకృత ఆదాయం రూ.44,821 కోట్లుగా ఉంది. ఇది ఏడాది క్రితం రూ.41,966 కోట్లు.

# టీవీఎస్ జూపిటర్ లవర్స్‌కు గుడ్ న్యూస్..

## కొత్త ఫీచర్లతో స్మార్టెస్ట్ వెర్షన్ రిలీజ్.

భారతదేశంలో స్కూటర్లకు ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణ ప్రాంతాల్లో స్కూటర్ల వినియోగం అధికం ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో ప్రతి సిగ్నల్ పాయింట్ వద్ద బైక్ ఆపి, గేర్‌లు మార్చుకుని వెళ్లడం చికాకుగా అనిపిస్తుండడంతో చాలా మంది స్కూటర్లను ఆశ్రయిస్తున్నారు. అలాగే మహిళా ఉద్యోగులు సైతం స్కూటర్లను వాడడానికి ఇష్టపడడంతో వీటి డిమాండ్ అమాంతం పెరిగింది. దీనికి అనుగుణంగా కంపెనీలు కూడా కొత్త ఫీచర్లతో స్కూటర్లను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తున్నాయి. ఈ స్కూటర్ల రంగంలో మొదటి నుంచి హోండా యాక్టివా, టీవీఎస్ జూపిటర్ తమదైన హవా నిరూపిస్తున్నాయి. తాజాగా టీవీఎస్ జూపిటర్ 125లో నవీకరించిన వేరియంట్‌ను విడుదల చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అదనపు రైడర్ సౌలభ్యం కోసం కనెక్ట్ చేసిన ఫీచర్లతో టీవీఎస్ జూపిటర్ 125 మార్కెట్‌లో లాంచ్ చేశారు. ఈ అప్‌డేటెడ్ టీవీఎస్ జూపిటర్ 125లో ఎలాంటి ఫీచర్లు ఉన్నాయో? ఓ సారి తెలుసుకుందాం.



టీవీఎస్ జూపిటర్ 125 స్కూటర్ స్మార్ట్‌ఎక్స్ కనెక్ట్ సూట్‌తో ఆకర్షణీయంగా ఉంటుంది. జూపిటర్ స్కూటర్‌లో బ్లూటూత్ ఎనేబుల్ చేసిన టీఎఫ్‌టీ స్క్రీన్‌తో పాటు క్లస్టర్ ద్వారా స్మార్ట్ ఎక్స్ టాక్, స్మార్ట్ ఎక్స్ ట్రాక్ ఫీచర్లకు మరింత మద్దతు ఇస్తుంది. అంటే టీవీఎస్ జూపిటర్ 125 స్కూటర్ ఇప్పుడు టర్న్-బై-టర్న్ నావిగేషన్, వాయిస్ అసిస్టెంట్, కాల్, మెసేజ్ నోటిఫికేషన్‌లకు మద్దతు ఇస్తుంది. అలాగే రైడర్ రైడ్ చేస్తున్న సమయంలోనే సోషల్ మీడియా నోటిఫికేషన్‌లను కూడా వీక్షించే అవకాశం ఉంటుంది. రియల్ టైమ్ స్పోర్ట్స్ స్కోర్‌ల, వాతావరణ అప్‌డేట్‌లు, న్యూస్ అప్‌డేట్‌లను తెలుసుకోవడానికి వీలుగా ఉంటుంది. టీవీఎస్ జూపిటర్ 125 స్మార్ట్ ఎక్స్ కనెక్ట్ వేరియంట్ ఎలిగెంట్ రెడ్, మాట్ కాపర్ బ్రాంజ్ అనే రెండు కొత్త కలర్ ఆప్షన్‌లతో కంపెనీ లాంచ్ చేసింది.

ఈ నయా లాంచ్‌పై టీవీఎస్ మోటార్ కంపెనీకి చెందిన కమ్యూటర్స్, కార్పొరేట్ బ్రాండ్ %డ% డీలర్ ట్రాన్స్‌ఫర్మేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిరుద్ధ హల్దార్ మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో కనెక్ట్ అవ్వడం చాలా సౌకర్యంగా మారింది. స్మార్ట్‌ఎక్స్ కనెక్ట్‌తో సరికొత్త టీవీఎస్ జూపిటర్ 125 పరిచయం ప్రయాణంలో మిమ్మల్ని సజావుగా కనెక్ట్ చేసేలా రూపొందించామని వివరించారు. పనితీరు పరంగా జూపిటర్ 125 124.8 సీసీ ఎయిర్-కూల్డ్ పెట్రోల్ ఇంజన్‌తో వస్తుంది. అలాగే 8 హెచ్‌పీ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే లీటర్ పెట్రోల్‌కు 57.27 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. జూపిటర్ స్టార్ట్ ధరలు రూ. 86,305 నుంచి రూ. 96,655 వరకూ ఉంటాయి. జూపిటర్ స్మార్ట్ కనెక్ట్ టాప్ ట్రిమ్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది.

# మొదలెట్టిన చోటే ముగిసిన మార్కెట్లు..

## నీరసంగానే Sensex, Nifty



: దేశీయ స్టాక్ మార్కెట్లు తమ వరుస నష్టాల ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు సాయంత్రం దాదాపుగా ప్రారంభ స్థాయిల వద్దే ప్రయాణాన్ని ముగించాయి.

మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 232 పాయింట్లు నష్టపోగా.. మరో కీలక సూచీ నిఫ్టీ 82 పాయింట్లను కోల్పోయింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 32 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 454 పాయింట్లు పతనమయ్యాయి. స్మాల్ క్యాప్ సూచీ 0.7 శాతం మేర నష్టపోయింది. ప్రధానంగా నేడు అన్ని రంగాల సూచీలు నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి.

%చీూజు%లో కోటక్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ లైఫ్, టీసీఎస్, ఎన్టీపీసీ, నెస్లే, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టాటా కన్జూమర్, ఎయిర్ టెల్, హెచ్సీఎల్ టెక్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్ ఫార్మా కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ గెయినర్లుగా నిలిచాయి.

ఇదే క్రమంలో ఐటీసీ, టాటా స్టీల్, బీపీసీఎల్, దివీ ల్యాబ్స్, సిప్లా, హిందుస్థాన్ యూనీలివర్, హీరో మోటార్స్, యూపీఎల్, హిందాల్కో, ఎస్బీఐ, గ్రాసిమ్, పవర్ గ్రిడ్, ఎల్ టి, యాక్సిస్ బ్యాంక్, జేఎస్డబ్ల్యూ స్టీల్, డాక్టర్ రెడ్డీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, కోల్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ కంపెనీల షేర్లు నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ లూజర్లుగా నిలిచాయి.



# మిచెల్ మార్ష్ అరుదైన రికార్డు..

### వన్డే ప్రపంచకప్ చరిత్రలోనే!

వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా పాకిస్తాన్‌లో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో మార్ష్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు.

పాకిస్తాన్ బౌలర్లను మార్ష్ ఊచకోత కోశాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో 108 బంతులు ఎదుర్కొన్న మార్ష్ 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 121 పరుగులు చేశాడు.

కాగా మార్ష్ తన పుట్టిన రోజునే సెంచరీని సాధించడం విశేషం. అక్టోబర్ 20న మార్ష్ 20వ వసంతంలోకి అడుగుపెట్టాడు. ఇక బర్త్‌డే రోజున సెంచరీతో చెలరేగిన మార్ష్ ఓ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో బర్త్‌డే రోజున సెంచరీ నమోదు చేసిన రెండో ఆటగాడిగా మార్ష్ రికార్డులకెక్కాడు.

ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో తొలి స్థానంలో కివీస్ దిగ్గజం రాస్ టేలర్ ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై టేలర్ తన జన్మదినం నాడు సెంచరీ చేశాడు. ఓవరాల్‌గా అంతర్జాతీయ వన్డేల్లో ఈ ఫీట్ సాధించిన లిస్ట్‌లో మార్ష్ ఆరో స్థానంలో నిలిచాడు.

# విరాట్ కోహ్లీ సెంచరీకి అంపైర్ సాయం చేశాడా..?

### అది వైడా..? కాదా..?

బిగ్ షాక్..



పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ.. వన్డేల్లో 48వ శతకాన్ని అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా పూణే వేదికగా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లలతో 103 పరుగులతో అజేయంగా నిలిచాడు.

కోహ్లీ సూపర్ శతకంతో బంగ్లా పై భారత జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా వన్డే ప్రపంచకప్‌లో వరుసగా నాలుగో విజయాన్ని భారత్ సొంతం చేసుకుంది.

అయితే.. ఈ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ చేయడం ఓ నమ్మశక్యం కాని విషయం. ఎందుకంటే విరాట్ కోహ్లీ 74 పరుగుల వద్ద ఉన్నప్పుడు భారత విజయానికి 27 పరుగులు అవసరం. ఆ సమయంలో కోహ్లీ సెంచరీ చేస్తాడని ఎవ్వరూ కూడా ఊహించి ఉండరు. అయితే.. నాన్ స్ట్రైక్‌లో ఉన్న కేఎల్ రాహుల్ ప్రోత్సాహంతో విరాట్ కోహ్లీ శతకాన్ని అందుకున్నాడు.
కోహ్లీ శతకాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించిన బంగ్లా..!41 ఓవర్లు ముగిసే సరికి విరాట్ కోహ్లీ 97 పరుగులతో ఉన్నాడు. టీమ్‌ఇండియా విజయానికి రెండు పరుగులే అవసరం. 42వ ఓవర్ ను బంగ్లా బౌలర్ నసుమ్ అహ్మద్ వేశాడు. కావాలని వేశాడో అలా వెళ్లిందో తెలియదు గానీ బంతిని లెగ్ సైడ్ దిశగా వేశాడు. అంపైర్ దీన్ని వైడ్ గా ప్రకటిస్తాడా..? లేదా..? అని విరాట్ కోహ్లీ అంపైర్ వైపు చూశాడు.

అయితే.. బంతిన వేసినప్పుడు కోహ్లీ కాస్త లోపలికి జరిగాడని భావించిన అంపైర్ కెటిల్‌బరో వైడ్ ఇవ్వలేదు. దీంతో కోహ్లీతో పాటు అభిమానులు ఊరట చెందారు. మూడో బంతికి సిక్స్ కొట్టి కోహ్లీ శతకాన్ని అందుకున్నాడు.
హార్దిక్ పాండ్య గాయంపై బీసీసీఐ అప్‌డేట్..

అంపైర్ పై విమర్శలు..!అంపైర్ కెటిల్ బరో నిర్ణయం పై ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చనే నడుస్తోంది. కొందరు అతడి నిర్ణయాన్ని సమర్థిస్తుండగా మరికొందరు మాత్రం తప్పని అంటున్నారు.

ఏ తరహా క్రికెట్‌లో అయినా సరే ఆ బంతిని వైడ్‌గానే ప్రకటిస్తారు అని కామెంట్లు చేస్తున్నారు. దీనిపై ఐసీసీ స్పందించాలని కోరుతున్నారు. కోహ్లీ శతకం చేసేందుకు అంపైర్ కెటిల్ బరో పరోక్షంగా సాయం చేశాడని అంటున్నారు.




# కొంచెం కూడా ఓపిక లేదు..

### అలా వికెట్లు పారేసుకుంటే ఎలా?:

### యువ బ్యాటర్లపై భారత దిగ్గజం ఫైర్

టీమిండియా యువ బ్యాటర్లు శుబ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌ల ఆట తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ మండిపడ్డాడు.

బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో నిర్లక్ష్యంగా వికెట్ పారేసుకుని భారీ స్కోర్లు చేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్నారని విమర్శించాడు. ముఖ్యంగా శ్రేయస్ అయ్యర్‌కు క్రీజులో నిలబడే ఓపిక ఉండటం లేదని.. విరాట్ కోహ్లిని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందంటూ యువ ప్లేయర్‌కు చురకలు అంటించాడు. అయ్యర్‌తో పోలిస్తే గిల్ కాస్త నయమేనని.. అయితే, ఇలాంటి ప్రతిష్టాత్మక? ఈవెంట్లలో ఫిఫ్టీలను సెంచరీలుగా మార్చడంపై మరింత దృష్టి సారించాలని గావస్కర్ సూచించాడు.



# ఫోన్ ఇస్తా.. మరీ నాకేంటీ..?

బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. అందుకు కారణం వాల్తేరు వీరయ్య, ఏజెంట్ చిత్రాలలో హాట్‌హాట్ ఐటెమ్ సాంగ్స్‌లో కనిపించడం ఓ కారణమైతే... ఇనస్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ అందాలను ఆరబోస్తూ పోస్ట్ చేసే ఫొటోలు మరో కారణం. ఈ మధ్యన జరిగిన భారత - పాక్ వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లో తన ఖరీదైన ఫోన్ పోగొట్టుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా తెలిపారు. వెంటనే సమీప పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేశారు. కానీ ఫోన్ మాత్రం తిరిగి రాలేదు. దాంతో ఫోన్ తిరిగి ఇచ్చినవారికి రివార్డ్ ఇస్తానని ఇనస్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ చేసింది. ఫోన్ పోయిన లోకేషన్‌ను కూడా షేర్ చేసింది. సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్ట్‌కు ఫలితం కనిపించింది. ఓ అజ్ఞాతవ్యక్తి నుంచి ఆమెకు మెసేజ్ వచ్చింది. 'మీ ఫోన్ నా దగ్గరే ఉంది. అది మీకు దక్కాలంటే క్యాన్సర్‌తో బాధపడుతున్న నా సోదరుడిని కాపాడుకోవడం కోసం సాయం చేయండి' అని సదరు వ్యక్తి కండీషన్ పెట్టాడు. అందుకు ఊర్వశి రౌతేలా సరే అన్నట్లు థంబ్స్ పోస్ట్ చేసింది. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. అయితే ఒప్పందం ప్రకారం అతను ఫోన్ తెచ్చాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది.



# అదరగొట్టిన టైగర్ నాగేశ్వరరావు

మాస్ మహారాజా రవితేజ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. స్టూవర్టుపురంలో పేరుమోసిన గజదొంగ 'టైగర్ నాగేశ్వరరావు' జీవితం ఆధారంగా రూపొందిన ఈ చిత్రానికి వంశీకృష్ణ దర్శకత్వం వహించారు. అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ కథానాయికలు. 'వాల్తేరు వీరయ్య', "ధమాకా' చిత్రాలు మినహాయిస్తే మిగిలిన చిత్రాలు అంతంత మాత్రంగానే ఆడాయి. కానీ 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల మొదలు ట్రైలర్ వరకూ సినిమాకు హైప్ తీసుకొచ్చాయి. దీనికి తోడు పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయడంతో నార్త్‌లో కూడా ప్రచారం బాగా చేశారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి ఈ చిత్రం ఎలా ఉందో.. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఏం మాట్లాడుకుంటున్నారో చూద్దాం... సినిమా ఫస్టాఫ్ అయ్యేసరికి స్పందన బాగానే ఉంది. ట్విట్టర్ వేదికగా నెటిజన్లు పాజిటివ్‌గానే మాట్లాడుకుంటున్నారు. డార్క్ క్యారెక్టర్‌లో రవితేజ యాక్షన్ అద్భుతంగా ఉందని, ఆ క్యారెక్టర్‌కు పర్ఫెక్ట్ యాప్ అని రాసుకొస్తున్నారు. అలాగే యాక్షన సీన్స సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయని చెబుతున్నారు. ట్రైన్ సీక్వెన్స్ ఆసక్తికరంగా ఉందని ట్వీట్స్ చేస్తున్నారు. లవ్‌ట్రాక్ అంతగా వర్కవుట్ కాకపోవడం సినిమాకు మైనస్ అని, ఓ మోస్తరు సినిమా సోసోగా సాగిందని ఓ నెటిజన పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో రవితేజ్ బెస్ట్ పెర్ఫార్మెన ఇదేనని చెబుతున్నారు. జీవీ ప్రకాష్ మ్యూజిక్ ఫర్వాలేదనిపించింది. కొత్తగా ఏమీ చేయలేదని అభిప్రాయపడుతున్నారు. కొందరు నెటిజన్లు యావరేజ్ టాక్ అని అంటుంటే మరికొందరు 3.25 రేటింగ్ ఇచ్చి సూపర్ హిట్ అని హల్‌చల్ చేస్తున్నారు.

లియో

# తొలిరోజు రికార్డు ఎంతో తెలుసా..?



పలు వివాదాలు, అడ్డంకుల మధ్య విజయ్ హీరోగా తెరకెక్కిన 'లియో' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో నడుస్తోంది. అయితే వసూళ్ల పరంగా ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే అత్యధిక వసూళ్లు చేసిన ఈ చిత్రం మొదటిరోజు మంచి బిజినెస్ చేసింది. ట్రేడ్ పండితుల లెక్కల ప్రకారం వరల్డ్‌వైడ్‌గా తొలిరోజు రూ.140కోట్లకు పైగా రాబట్టిందని చెబుతున్నారు. దీంతో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు రాబట్టిన కోలీవుడ్ చిత్రంగా రికార్డ్ సృష్టించింది. నార్త్ అమెరికాలో అక్టోబర్ 19న విడుదలైన అన్ని సినిమాల్లో 'లియో' టాప్‌లో నిలిచింది. కోలీవుడ్ సినిమా ఇలా ఓవర్సీస్‌లో టాప్ వన్‌లో కొనసాగడం చాలా అరుదు అంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్‌లు పెడుతున్నారు. దీంతో విజయ్ ఫాన్స్ ఖుషీ అవుతున్నారు. అభిమాన హీరో సాధించిన విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. లోకేష్ కనగరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రారంభం నుంచి ఎన్నో వివాదాల మధ్య నలిగింది. విడుదలకు ముందుకు కూడా ఈ చిత్రానికి పలు సమస్యలు ఎదురయ్యాయి.ట్రైలర్ విడుదల తర్వాత అందులో అభ్యంతరకర డైలాగ్‌లు ఉన్నాయంటూ గొడవ చెలరేగింది తమిళనాడు ప్రభుత్వం బెనెఫిట్ షోలకు అనుమతి వ్వలేదు. వీటన్నింటి మధ్య కూడా సినిమా సక్సెస్ అయ్యి రికార్డులు సృష్టించడంతోచిత్రబృందమంతా ఆనందం వ్యక్తం చేస్తోంది. ఇందులో విజయ్ సరసన త్రిష కథానాయికగా నటించింది.

# నందమూరి బాలకృష్ణకు అభినందనల వెల్లువ



నందమూరి బాలకృష్ణ, శ్రీలీల, కాజల్ అగర్వాల్ ముఖ్య తారాగణంగా విడుదలైన 'భగవంత్ కేసరి'కి మంచి పాజిటివ్ టాక్ వస్తోంది. అటు ప్రేక్షకుల నుంచి, ఇటు క్రిటిక్స్, ఇక బాలకృష్ణ అభిమానులు అయితే సరేసరి, ఈ సినిమాకి మంచి ప్రసంశలు వస్తున్నాయి, బాలకృష్ణ మరోసారి బ్లాక్ బస్టర్ ఇచ్చారు

ఈ 'భగవంత్ కేసరి' తో అని అంటున్నారు. బాలకృష్ణ ఈ సినిమాలో తన ఇంతకు ముందు సినిమాలలో కాకుండా ఒక సాత్వికమైన నటనతో ఆకట్టుకు న్నారని అంటున్నారు. అలాగే దర్శకుడు అనిల్ రావిపూడి కథ పాతదే అయినా అతను కొత్తగా చెప్పే విధానం, కథనం అందరినీ ఆకట్టుకుం టోంది అని అంటున్నారు. ఈ సినిమాకి అతని రచన అదే డైలాగులు, ఎమోషన్స్ కి ప్రేక్షకులు ముగ్దులవుతున్నారు. మొదటిసారిగా బాలకృష్ణ తెలంగాణ యాసలో చెప్పే డైలాగులు, సహజంగా ఉన్నాయని, అలాగే పోరాట సన్నివేశాలు కూడా బాగున్నాయని అంటున్నారు. ఇక ఈ సినిమా దసరా పండగ సందర్భంగా ఈరోజు విడుదలవ్వటం, అందరూ బాగుంది అనటంతో ఇక బాలకృష్ణకి అభినవందాల వెల్లువ మొదలైంది

. ఈ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, ఇందులో నటించిన శ్రీలీలే, ఛాయాగ్రహణం అందించిన రాంప్రసాద్, అలాగే నిర్మాతలు బాలకృష్ణ ఇంటికి వెళ్లి అతన్ని అభినందించారు. ఈ సినిమాలో శ్రీలీల నటన అద్భుతంగా వుందని, ఆమె ఎమోషన్స్ తో పాటు పోరాట సన్నివేశాలు కూడా బాగా చేసిందని అభివర్ణిస్తున్నారు.



# మేం విడిపోతున్నాం

## బాలీవుడ్ బ్యూటీ శిల్పాశెట్టి

బాలీవుడ్ బ్యూటీ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా ట్విట్టర్‌లో పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట చర్చనీయాంశమైంది. 'మేం విడిపోతున్నాం. ఈ కష్టమైన తరుణంలో మాకు అండగా ఉండండి' అంటూ హార్ట్ బ్రేకింగ్ ఎమోజీని షేర్ చేశారు రాజ్ కుంద్రా. దీనితో నెటిజన్లు షాక్ అయ్యారు. రెండ్రోజుల క్రితమే భార్య గురించి గొప్పగా చెప్పుకొచ్చి ఇప్పుడు ఈ ట్విస్ట్ ఏంటి? అని నెటిజన్లు మండిపడుతున్నారు. రాజ్‌కుంద్రా తాజాగా 'యుటి 69' అనే చిత్రంతో నటుడిగా పరిచయమవుతున్నారు.

ఆయన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్నే తన భార్య శిల్పశెట్టితో చెప్పగా ఆమె మీదకి చెప్పు విసిరిందట. కొద్ది రోజులకు దర్శకుడు కథ చెప్పడంతో కన్విన్స అయ్యి శిల్పా అంగీకరించిందట. ఇదంతా ఇటీవల ముంబైలో జరిగిన 'యుటి 69' స్నీక్‌పీక్ లాంచ్లో చెప్పారు. ఇప్పుడు ఆయన చేసిన ట్వీట్ చూసి ఇంతలోనే ఇద్దరి మధ్య ఏం జరిగిందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. అయితే రాజ్‌కుంద్రా ట్వీట్‌లో పేరేమీ ప్రస్తావించలేదు. దాంతో నెటిజన్లకు మరో అనుమానం వచ్చింది. ఆ పోస్ట్ విడాకులకు సంబంధించినదే అని కొందరు అభిప్రాయపడుతుంటే.. మరికొందరు విడాకుల గురించి కాదని పోస్ట్‌లు చేస్తున్నారు. అందుకు కారణం లేకపోలేదు.. కొన్ని నెలలుగా రాజ్‌కుంద్రా ఫేస్‌కి హెల్మెట్ లాంటి మాస్క్ ధరించే బయటకు వెళ్తున్నారు. ఇన్నాళ్లు తనతో ఉంటోన్న మాస్క్ గురించి ఇలా ట్వీట్ చేసి ఉండొొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. తాజాగా ఆయన చేసిన మరో ట్వీట్‌తో క్లారిటీ వచ్చింది. "ఫేర్‌వెల్ మాస్క్..

సెపరేట్ అవ్వాల్సిన సమయం వచ్చింది. రెండేళ్లగా నన్ను రక్షిస్తునందుకు థ్యాంక్స్. 'యుటి 69'తో నా జర్నీలో కొత్త ఫేజ్ ప్రారంభం కాబోతుంది" అని పేర్కొన్నారు. దాంతో శిల్పశెట్టి అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఆ ట్వీట్ విడాకుల కోసం కాదు... ఫేస్ మాస్క్ గురించి' అని అర్థం చేసుకున్నారు. ప్రస్తుతం రాజ్‌కుంద్రా కలెక్ట్ చేసిన ఫేస్ మాస్క్‌ల వీడియో కూడా వైరల్ అవుతోంది. రెండేళ్ల క్రితం బ్లూ ఫిల్మ్స్ కేసులో కుంద్రా అరెస్ట్ అయ్యి ఆరు నెలలు జైల్లో ఉన్న సంగతి తెలిసిందే!

Printed,edited,published and owned by Kantheti Ramadevi, on behalf Sairam Publication